
జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :160 పేజీలు 8 వెల : 5
బుధవారం 08 ఏప్రిల్ 2026







## ఆంధ్రజ్యోతి కథనాలు సరికాదు

నేడు వాటి కార్యాలయాల ముందు నిరసనలు

ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స

అమరావతికి తాము వ్యతిరేకం కాదని...అక్కడ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని చెప్పకొచ్చారు. కూటమి కృషితోనే భోగాపురం వచ్చిందని ఒప్ప కొంటున్నానని అన్నారు. తాము ఈ ఎయిర్‌పోర్టుకి అన్ని అనుమతులు తెచ్చామని..కానీ ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌కి దారి లేదని ప్రస్తావించారు.

2లో..

రూ.39,436 కోట్లతో విలువైన

# 31 ప్రాజెక్టులు

### చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ ఆమోదం

- రుషికొండ భవనాల వినయోగం
- ఆదయ వనరుగా మార్చుకోవాలని నిర్ణయం
- కల్పక్కంలో ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్
- అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు
- ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు అభినందనలు

ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహక బోర్డు గ్రీన్‌సిగ్నల్

మోదీ నాయకత్వంలో అణుశక్తి రంగంలో భారత్ దూసుకుపోతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. తమిళనాడులోని కల్పక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని విజయవంతంగా సాధించింది.



2లో..



2లో..

## ఎబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి

ఇది ఫ్యాక్షన్ రాజకీయాలకు పరాకాష్ట

తీవ్రంగా ఖండించిన చంద్రబాబు, లోకేశ్

రాజధానిగా అమరావతి

## చట్టబద్ధత

గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం




2లో..



## హరీష్‌రావు అరెస్ట్

రైతులను పరామర్శించకుండా అడ్డుకుంటారా

ఇంత నిరంకుశంగా వ్యవహరించడం సరికాదు

హరీష్ రావు అరెస్ట్‌ను ఖండించిన బిఆర్ఎస్ నేతలు

మమ్మల్ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటి?: హరీశ్‌రావు

"కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా రాదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వచ్చేది సింగిల్ డిజిట్ మాత్రమే. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యింది. ప్రతిపక్షాలు కనీసం ప్రశ్నించవద్దని, ధర్నాలకు పోవద్దని అంటున్నారు. ప్రశ్నిస్తే కేసులు, విచారణలు, విజిలెన్స్ కేసులు అంటున్నారు. మమ్మల్ని అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది?"

హైదరాబాద్:పరిగి పర్యటనకు వెళ్లకుండా బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును అడ్డుకోవడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు గృహ నిర్బంధం అక్రమమని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని తెలిపారు. తప్పు చేయకుంటే ఈ సర్కార్‌కు భయమెందుకు అని ప్రశ్నించారు. రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా నిలదీశారు. అధికారం చేతిలో ఉందని ఈ ప్రభుత్వం అక్రమంగా రైతుల భూముల చెరబడుతున్నదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. రెండున్నరేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ వచ్చింది లేదు .. ఒక్క ఇటుక పేర్చింది లేదని విమర్శించారు. కానీ భూసేకరణ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తుం దని మండిపడ్డారు. తమ భూముల కోసం పోరాడుతున్న రైతులకు భరోసా ఇవ్వడం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ బాధ్యత అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ నిర్బంధం సిగ్గు చేటు అని విమర్శించారు. దొంగలు మిగతా 2లో

## యూరియా యాప్‌పై

హర్షం వ్యక్తం చేసిన రైతులు

యూరియాను శాస్త్రీయంగా వాడాలి

అధిక వాడకం వల్ల భూసారం తగ్గిపోతుంది

మంత్రి తుమ్మల



2లో..



2లో..

ఇరాన్ నాగరికత అంతమై పోవడం

## ఖాయం

ఇష్టం లేకపోయినా చర్చలు తప్పడం లేదు

హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు

మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్



2లో..

## ఇక చర్చల్లేవ్..!

### ద్వారాలు మూసేసిన ఇరాన్

ప్పందం చేసుకునేందుకు ఇరాన్ ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లో ఒప్పందం చేసుకోబోమని తేల్చి చెప్పింది. తాజాగా ఒప్పందం రద్దు కావడంతో డెడ్‌లైన్‌కు ముందుగానే అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా భీకర దాడులు చేస్తున్నాయి. దీంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి.



2లో..

## వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

### పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం

తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల

నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్



నాగర్ కర్నూల్: తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుం టున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు .కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ మిగతా 2లో

# వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం



హైదరాబాద్: తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. ఒక్కోసారి పిడుగు పడ్డ ప్రదేశంలోనే మరోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్‌ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.

# ఇక చర్చల్లేవ్..!

## ద్వారాలు మూసేసిన ఇరాన్



హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు ముగుస్తున్న వేళ ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికాతో జరుగుతున్న శాంతి చర్చలకు ద్వారాలు మూసేసింది. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వరంగ మీడియా సంస్థ టెహ్రాన్ టైమ్స్ వెల్లడించింది. "అమెరికాతో ఉన్న అన్ని దౌత్య, పరోక్ష సంభాషణ మార్గాలను ఇరాన్ మూసివేసింది. ఇరు దేశాల మధ్య సందేశాల మార్పిడిని కూడా నిలిపివేసింది" అంటూ టెహ్రాన్ టైమ్స్ 'ఎక్స్' వేదికగా పేర్కొందిట్రంప్ ఇచ్చిన గడువు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 5:30 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం రాత్రి 8 గంటలు) ముగియనుంది. అప్పట్లోగా హర్మూజ్‌ను తెరవకపోతే ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్కేంద్రాలను నేలమట్టం చేస్తామని ట్రంప్ ఇది వరకే హెచ్చరించారు. తాజాగా ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని వ్యాఖ్యానించారు. ట్రంప్ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా.. అమెరికా, దాని మిత్రదేశాలు కూడా తమ దెబ్బ రుచి చూస్తాయని ఇరాన్ పేర్కొంది. ఈ క్రమంలోనే ఈజిప్టు, పాకిస్థాన్, తుర్కియే మధ్యవర్తిత్వంలో ఇరు దేశాల మధ్య జరుగుతున్న చర్చలకు ముగింపు పలికింది. శాంతి చర్చల్లో భాగంగా 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన తీసుకురాగా ఇప్పటికే ఇరాన్ తిరస్కరించిన విషయం తెలిసిందే.

# ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని పౌర, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. అంతర్జాతీయ నేరంగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించినప్పటికీ అమెరికా దాడులు కొనసాగిస్తోంది.ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్ లో ఉన్న దాదాపు 50 లక్ష్యాలపై తమ దళాలు దాడులు జరిపినట్లు అమెరికా వెల్లడించింది. అక్కడి రక్షణ వ్యవస్థలపై కూడా దాడులు చేసినట్లు తెలిపింది. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి మెరైన్‌లతో ఆపరేషన్ చేపట్టడానికి అగ్రరాజ్యం యోచిస్తున్నట్లు సమాచారం. ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ అమెరికా-ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ స్పందించింది. ఈ రాత్రికి ఇరాన్ నాగరికత తుడిచి పెట్టుకోబోతోందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టింది.

# రూ.39,436 కోట్లతో విలువైన 31 ప్రాజెక్టులు

అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన 16వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. రూ.39,436 కోట్ల విలువైన 31 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది.
ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా 1,11,278 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. అమరావతి క్వాంటం వ్యాలీలో 3 సంస్థల ఏర్పాటుకు ప్రోత్సాహక బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. సాగు వ్యర్థాల సద్వినియోగం కోసం యూనిట్ల ఏర్పాటుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఆధునిక భద్రతా ప్రమాణాలతో పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాయలసీమను సౌరవిద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రానున్న రోజుల్లో సౌరవిద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాలని, సౌరవిద్యుత్ సామర్థ్యానికి అనుగుణంగా పెట్టుబడులు ఆకర్షించాలని సీఎం సూచించారు.



### రుషికొండ భవనాల వినయోగం ఆదయ వనరుగా మార్చుకోవాలని నిర్ణయం

అమరావతి విశాఖ రుషికొండ భవనాల వినియోగంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ తమ అధ్యయన తుది నివేదికను సిద్ధం చేసింది. సచివాలయంలోని మంత్రి కందుల దుర్గేశ్ కార్యాలయంలో సబ్ కమిటీ ఐదోసారి భేటీ అయ్యింది. మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాలవీరాంజనేయస్వామి వర్చువల్‌గా హాజరయ్యారు. గత నాలుగు భేటీల్లో తీసుకున్న నిర్ణయాలపై చర్చించిన మంత్రులు.. పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలపై తుది నివేదిక సిద్ధం చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతోపాటు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి. ఈ భవనాల నిర్వహణకు తాజ్, అట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా.. వాటికి అవకాశం కల్పించే అంశంపై కమిటీ చర్చించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు, రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి, తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ తెలిపారు.

### కల్పక్కంలో ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు అభినందనలు

అమరావతి దేశ అణుశక్తి ప్రయాణంలో కీలక ముందడుగు పడటం గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు తెలిపారు. స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ క్రిటికాలిటీని సాధించిందన్నారు. దేశ అణు కార్యక్రమంలో రెండో దశకు ముఖ్యమైన మైలురాయి సాధించామని తెలిపారు. మోదీ నాయకత్వంలో అణుశక్తి రంగంలో భారత్ దూసుకుపోతుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. తమిళనాడులోని కల్పక్కంలో ఏర్పాటు చేసిన ప్రోటోటైప్ పాస్ట్ బ్రీడర్ రియాక్టర్ సోమవారం క్రిటికాలిటీని విజయవంతంగా సాధించింది. దీంతో దేశ అణు కార్యక్రమంలో రెండో దశలో ఇది అత్యంత కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత శాస్త్రీయ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొంటూ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని అభినందనలు తెలిపారు.

# ఆంధ్రజ్యోతి కథనాలు సరికాదు

విశాఖపట్నం: ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ వార్తా వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఎవరైనా విమర్శ చేస్తే విధాన పరంగా ఉండాలన్నారు. ఇందుకు నిరసనగా బుధవారం ఏపీలోని అన్ని జిల్లాల్లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని వైసీపీ కార్యాలయంలో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి మావిగాన్ అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారని అన్నారు. రాజధాని పరిధిలో వీటిని తీసుకురమ్మని తాము అంటున్నామని.. ఇందులో తప్పు ఏం ఉందని చెప్పారు. తమ నాయకుడు అభిప్రాయాన్ని తాము గౌరవిస్తున్నామన్నారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని...అక్కడ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. కూటమి కృషితోనే భోగాపురం వచ్చిందని ఒప్పు కొంటున్నానని అన్నారు. తాము ఈ ఎయిర్‌పోర్టుకి అన్ని అనుమతులు తెచ్చామని..కానీ ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌కి దారి లేదని ప్రస్తావించారు. అందుకే తాము భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దారేదని అడుగుతున్నామన్నారు. రుషికొండ భవనాలు తమ కోసం ఉంచుతున్నారేమోనని అన్నారు. ఏపీలో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని చెప్పారు. మహిళలు రోజుకోకరు హత్యకు గురవుతున్నారని, వారిపై అత్యాచారాలు జరుగుతున్నాయని బొత్స సత్యనారాయణ ఆరోపించారు

# యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

హైదరాబాద్:దేశంలోనే అధికంగా యూరియా వాడుతున్న రాష్ట్రాలలో తెలంగాణ కూడా ఉందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు యూరియాను అధికంగా వినియోగించవద్దని కోరారు. యూరియాను అధికంగా వాడటం వల్ల, నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, రానురాను దిగుబడులు కూడా తగ్గుతాయని, చీడ పీడల సమస్యలు పెరుగుతాయని తెలిపారు. ఇప్పుడు పంటల కోతల సమయం వచ్చిందని, రైతులు కోతల అనంతరం వచ్చే పంట వ్యర్థాలను కాల్చవద్దని అన్నారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా.. ఈ రోజు నిర్వహించి రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రిగారు.. యూరియా యాప్ మరియు యూరియా వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికంగా పాల్గొనేలా



అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. యూరియా యాప్ పై రైతుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని, ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని, ఉచిత సమయంలో తెచ్చుకునేందుకు వీలు కలిగిందని, దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియా యాప్ ని కొనియాడారు. భవిష్యత్తులో కూడా యూరియా యాప్ తోనే యూరియా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని రైతులు కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, రైతుల అభిప్రాయాల మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రిగారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు మంత్రి వివరించారు. రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చని, పామాయిల్ పంటను వేసి కూడా వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులందరు పామాయిల్ పంటను వేసినట్లయితే స్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని అన్నారు. సచివాలయంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, సర్పంచ్ లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రతిపాదించిన డంపింగ్ యార్డు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.

# ఎబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి

అమరావతి: హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడి యత్నాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు, రౌడీలు దాడికి దిగడం మీడియా స్వేచ్ఛపై దాడిగా సీఎం అభివర్ణించారు. సొంతంగా మీడియా సంస్థలను నడుపుతూ.. మీడియాను అడ్డుపెట్టుకుని అనైతిక చర్యలకు పాల్పడుతోన్న వైసీపీ.. తమను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతిపై ఆరోపణలు, దూషణలు చేయడం అసంబద్ధం అన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మీడియా సంస్థలపై, ఆంధ్రజ్యోతిపై అనేక వేధింపులకు, కుట్రలకు పాల్పడినా నిబ్బరంగా నిలిచాయి తప్ప భయపడలేదని చంద్రబాబు గుర్తుచేశారు. రౌడీ మూకలను వెంటేసుకుని స్వయంగా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు మీడియా కార్యాలయంపైకి వెళ్లడం వైసీపీ రౌడీ సంస్కృతికి నిదర్శనమని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు. వేమూరి రాధాకృష్ణ దశాబ్దాలుగా కేసులు, దాడులు, ఒత్తిళ్లకు భయపడ కుండా పత్రికను, ఛానల్‌ను నడుపుతున్నారన్నారు. దాడులు, నిరసనలు, బెదిరింపులతో మీడియాను భయపెట్టాలనే వైసీపీ రాజకీయాలకు కాలం చెల్లిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అధికారంలో ఉండగా మహిళల పట్ల, సొంత కుటుంబ సభ్యుల పట్ల వైసీపీ నాయకులు, ఆ పార్టీ అధ్యక్షుడు వ్యవహరించిన తీరును మహిళా సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. రాజధానిపై వైసీపీ కుట్రలను ప్రశ్నించిన ఆంధ్రజ్యోతి సంపాదకీయానికి సమాధానం చెప్పలేక.. దాడులు నిరసనలతో వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు. ఈ దాడులను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్షన్ బెదిరింపులకు రాధాకృష్ణ భయపడే వ్యక్తి కాదని లోకేశ్ అన్నారు.
'జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసం వైసీపీ రౌడీ మూకలు ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి ప్రయత్నించడం ఆ పార్టీ విష సంస్కృతిని మరోసారి బయటపెట్టింది.

# రాజధానిగా అమరావతి చట్టబద్ధత

గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం

అమరావతి: రాజధానిగా అమరావతి చట్టబద్ధత, గెజిట్ విడుదలపై ఏపీ హైకోర్టు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు సమీపంలో న్యాయవాదుల ఆధ్వర్యంలో అమరావతి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాజధాని రైతులు, మహిళలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. న్యాయమూర్తుల బంగ్లాల నుంచి హైకోర్టు వరకు ర్యాలీగా వెళ్లారు. ఆపై న్యాయస్థానం వద్ద జాతీయ పతాకానికి న్యాయవాదులు, రైతులు నమస్కారం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాజధాని అమరావతిని కాపాడిన ప్రాణదాతగా నాటి మండలి చైర్మన్ మహ్మద్ షరీఫ్‌కు పువ్వులు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు రాజధాని రైతులు. న్యాయస్థానం, శాసనమండలి చొరవతో అమరావతి
అజరామరమైందని రైతులు తెలిపారు. హైకోర్టు ముందున్న త్రివర్ణపతాకం ఎదుట నిలబడి 'జై అమరావతి' అంటూ నినాదాలు చేశారు. అమరావతిని కాపాడినందుకు హైకోర్టుకు రైతులు హారతి పట్టి, సాష్టాంగ నమస్కారం చేశారు. హైకోర్టు వద్ద సంబరాల్లో శాసనమండలి మాజీ చైర్మన్ మహమ్మద్ షరీఫ్, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు, రెరా చైర్మన్ శివారెడ్డి, గ్రంధాలయ కార్పొరేషన్ చైర్మన్ గోనుగుండ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.


# మరింత పటిష్టంగా కాలేజీ విద్య

అమరావతి:కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాలేజీ విద్యను రీ-ఓరియేంటేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు అధ్యయనం చేయాలని, యూనివర్సిటీలతో నిత్యం అనుసంధానం చేసుకోవాలని సూచించారు. మంగళవారం ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ట్రెడిషన్ కోర్సులతో పాటు డిమాండ్ ఉన్న కోర్సులను, కొత్త కరిక్యులాన్ని ప్రవేశపెట్టేలా కసరత్తు చేయాలని నిర్దేశించారు. ఈ మేరకు కరికుల్యాన్ని రీ-స్ట్రక్చర్ చేసేలా చూడాలన్నారు. అలాగే యూనివర్సిటీల ర్యాంకింగులు కూడా మరింతగా పెరగాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశంచేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నిర్దేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు. ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలని మార్గనిర్దేశర చేశారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం
కాకూడదని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా తాము ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోందని.. ఇది కొనసాగాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంతోపాటు ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్లు సర్వేలో తేలిందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని ఎంత వేగంగా చేపడుతున్నారో.. ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదే స్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నామన్నారు. రీచుల వద్ద, స్టాక్ యార్డుల వద్ద రవాణా పేరుతో కానీ... ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదని హుకుం జారీ చేశారు. ఈ విషయంపై పటిష్ఠ నిఘా పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీతోపాటు... మిగిలిన యూనివర్సిటీలు కూడా ర్యాకింగులను మరింతగా పెంచుకోవాల్సి ఉందని సూచించారు. ఇదే సందర్భంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ కూడా మరింత యాక్టివ్‌గా ఉండాలని.. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని నిర్దేశించారు. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు కానీ... విమర్శలు కానీ రాకూడదన్నారు. శాప్ విభాగం తన యాక్టివిటీని మరింత పెంచుకోవాలని సూచించారు. 5కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల్లో, యువతలో ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కల్పించేలా శాప్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని..
ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయని.. ఇలాంటి వాటిని నివారించాలని ఆదేశించారు.

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళు ,, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరీష్‌రావు అరెస్ట్



దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు .. కాంగ్రెస్ నేతలు భూములను దోచుకుంటున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం ఎంత అణచివేసినా ప్రజలు, రైతుల తరపున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. బాధిత రైతులను కలిసేందుకు వెళ్లకుండా హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలపై ఆంక్షలు, హౌస్ అరెస్టులపై మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. అక్రమంగా పేదల భూములను గుంజుకుంటున్న ప్రభుత్వం.. బాధితులను కలవడానికి వెళ్తుంటే ఇన్ని నిర్బంధాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుందని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. రైతుల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టులా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొందన లేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీశ్‌రావు అంటే ఎందుకంత భయమని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజల పాలిట శాపంగా మారుతున్న పాలన అని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ అవినీతిని బయటపెడుతూనే ఉంటామని హెచ్చరించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## ముగిసిన రాష్ట్రస్థాయి వృషభముల బండలాగుడు పోటీలు.

**ఉదయం న్యూస్ రుద్రవరం**



మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న వృషభములకు రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ముగిశాయి. గ్రామంలో ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ బండలాగుడు పోటీలలో న్యూ క్యాటగిరి విభాగం విజేతలు.ఎంఅక్షర రెడ్డి రాయవరం లింగాల మండలం నాగర్ కర్నూల్ జిల్లాకుమ్మెత చంద్ర ఓబుల్ రెడ్డి గొల్లపల్లి దువ్వూరు మండలం కడప జిల్లాఅక్షర రెడ్డి రాయవరం లింగాల మండలం నాగర్ కర్నూల్ జిల్లాగుండం చెన్నా రెడ్డి చిన్న కానాల సంజామల మండలం నంద్యాల జిల్లాడిలింగమయ్య ఇసుక పల్లె సిరివెళ్ల మండలం నంద్యాల జిల్లా విజేతలుగా నిలవడంతో నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. తనదైన శైలిలో బండలాగుడు పోటీలు వ్యాఖ్యానంతో వ్యాఖ్యాతగంగారు చంద్రమోహన్ రెడ్డి అలరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు.

## పన్ను వసూలులో లక్షల బకాయిలు ఉన్న సంపన్నులను వదిలేసి సామాన్యులను పీడిస్తున్న మున్సిపల్ అధికారుల వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం

**కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి**



పన్ను వసూలులో లక్షల బకాయిలు ఉన్న సంపన్నులను వదిలేసి సామాన్యులను పీడిస్తున్న అధికారుల వైఖరిని నిరసిస్తూ అఖిలపక్ష పార్టీ ప్రజాసంఘాలు తలపెట్టిన జిల్లా వ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవారం మైదుకూరు మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ షాజహాన్ గారికి సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు ఏరియా కార్యదర్శి షావలి మాట్లాడుతూ స్థానిక సంస్థలు స్వయం పరిపాలన దిశగా నిధులు, విధులు చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన హక్కును అధికారులు అధికార పార్టీ నేతలు ఉల్లంఘిస్తున్నారని వారు ఆరోపించారు. మైదుకూరు మున్సిపాలిటీలో ఇంటి పన్ను నీటి పన్ను ఖాళీ స్థలాల పన్ను వసూలులో లక్షల బకాయిలు ఉన్న సంపన్న వర్గాల జోలికి పోకుండా సామాన్యులను పీడించి కుళాయి కనెక్షన్ కట్ చేస్తామంటూ, ఇంటికి తాళాలు వేస్తామంటూ ఫైనాన్స్ కంపెనీల కంటే అధ్వానంగా వ్యాపార సంస్థలను తలదన్నే విధంగా మున్సిపల్ అధికారులు వ్యవహరించారన్నారు. ఇంత ఒత్తిడి చేసి వసువులైన జనరల్ ఫండ్ ను తిరిగి జనం కోసం మౌలిక సదుపాయాలైన రోడ్లు కాలువలు వీధిలైట్లు త్రాగునీటి వసతి కల్పనకు ఖర్చు చేయడంలో శ్రద్ధ పెట్టడం లేదన్నారు. మురికివాడల్లో మౌలిక సమస్యలతో వేసవి ఆరంభంలోనే గుక్కెడు మంచినీటి కోసం కటకటా అనాల్సి వస్తుందన్నారు. చిన్నపాటి వర్షాలకే బయటికి పోయే మార్గాలు లేక మురికి కూపాలుగా మారి, దోమలకు నిలయాలై చికెన్ గున్యా డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాల బారినబడి ఆసుపత్రుల చుట్టూ తిరిగి అప్పులపలై ఉన్న ఇంటిని కూడా అమ్ముకునే దుస్థితి నెలకొన్నది అన్నారు. జనం నుండి వసూలు చేసిన జనరల్ ఫండ్ ను జనావాసాల్లో కాకుండా సంపన్న వర్గాల ఆర్థిక ప్రయోజనాల కోసం వెంచర్లలో ఖర్చు చేస్తున్నారని వారు ఆరోపించారు. లక్షల నుండి కోట్లలో బకాయిలు ఉన్న సంపన్నుల జోలికి ఎందుకు పోవడం లేదని నగరపాలక సంస్థ అధికారులు నిలదీశారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, రైల్వే, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ లాంటి సంస్థలు లక్షల బకాయిలు పేరుకుపోయినప్పటికీ వసూలులో ఎందుకు జాప్యం చేస్తున్నారని వారు నిలదీశారు. ప్రభుత్వం నుండి బిపిఎస్, మ్యుటేషన్, అమృత్, స్టాంప్ డ్యూటీ ఫీజు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. మున్సిపల్ పాలకవర్గం గడువు ముగియడంతో పోటీపడి పన్ను వసూలు చేసి వచ్చిన జనరల్ ఫండ్ ను అధికారులు అధికార పార్టీ నేతలు ఇస్తారాజ్యంగా ఖర్చు చేయడానికి పక్కా ప్రణాళిక రూపొందించుకున్నారని వారు విమర్శించారు. వివిధ విభాగాలలో అధికార పార్టీ నేతలను అనధికారిక ప్రజా ప్రతినిధులుగా గౌరవిస్తూ ఏ విభాగంలో ప్రజలకు పని కావాలంటే అధికారులకు అధికార పార్టీ నేతలకు మామూలు ముట్ట చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని వారు ఆరోపించారు. పన్ను వసూళ్లలో సంపన్న వర్గాన్ని వదిలి పేద ప్రజలను పీడిస్తే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వారు హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు ఏరియా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ నాయకులు శ్రీను బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శిరివెళ్ల మండల జనసేన పార్టీ కన్వీనర్ పసుల నరేంద్ర.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



జనసేన పార్టీ పిఏసి చైర్మన్ మరియు ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కు శిరివెళ్ల మండల జనసేన పార్టీ కన్వీనర్ పశువుల నరేంద్ర హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నీతి నిజాయితీకి స్వచ్ఛమైన ప్రజాపరిపాలనకు నిలువుటద్దంగా నాదెండ్ల మనోహర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల మన్ననలు పొందుతున్నరని ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగుతూ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవ చేసే భాగ్యం దేవుడు కల్పించాలని పసుల నరేంద్ర కోరారు.

## నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత " అనే 90 రోజుల జలయజ్ఞాన్ని ఘనంగా ప్రారంభించిన బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**



ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, బద్వేల్ నియోజకవర్గంలో "నీటి భద్రత – సాగు నీటి సంఘాల బాధ్యత" అనే 90 రోజుల జల యజ్ఞాన్ని ఈరోజు మేము ఘనంగా ప్రారంభించాము. మన నియోజకవర్గంలోని ప్రతి చెరువును పునరుద్ధరించి, భూగర్భ జలాలను పెంచడం ద్వారా రైతులకు సాగునీటి భద్రత కల్పించడమే నా ప్రధాన లక్ష్యం. ఇందుకోసం రూపొందించిన 4 దశల ప్రణాళిక ద్వారా మొదటి 10 రోజుల్లో పనుల గుర్తింపు , తదుపరి 5 రోజుల్లో నిధుల మంజూరు , మరియు 70 రోజుల్లో పనుల అమలును పారదర్శకంగా పూర్తి చేస్తాము. నేను స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చూస్తానని మన నియోజకవర్గ రైతు సోదరులకు భరోసా ఇస్తున్నాను. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న గారు, ఆర్డీఓ చంద్రమోహన్ గారు, తెలుగు గంగ జుజు శేషు బాబు గారు ఎల్.ఎస్.బి డ్యామ్ చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజా గారు, వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి , జిల్లా ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య , ఆయకట్టు చైర్మన్ భూమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, పోరుమామిళ్ల టౌన్ సర్పంచ్ యనమల సుధాకర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పులూరు రామసుబ్బారెడ్డి బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవి కుమార్ రెడ్డి అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు పాపుదీపు మల్లికార్జునరెడ్డి బి కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుబ్బారావు బద్వేల్ ఎక్స్ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ముఖ్యంగా, ఈ బృహత్తర జల యజ్ఞంలో భాగస్వాములయ్యేందుకు పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## మీడియా ప్రతినిధులకు మెగా ఉచిత వైద్య శిబిరం.

**నంద్యాల ఏప్రిల్ 7 :- ఉదయం న్యూస్ ప్రతినిధి**



నంద్యాల ఆర్డీఓ కార్యాలయ సమీపంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో మంగళవారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు..జిల్లా కలెక్టర్ వారి సహకారంతో.. జిల్లా సమాచార మరియు పౌరసంబంధాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు..కార్యక్రమంలో పాల్గొన్న డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. లలిత, ఐడపీఆర్ డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య, గైనకాలజిస్టులు డా. అనూష, అయేషా, పీడియాట్రిక్ డా. అనిత, సైక్రియాటిస్ట్ డా. శరత్ చంద్ర, జనరల్ మెడిసిన్ డా. ప్రియాంక, శైలజ, కార్డియాలజిస్ట్ డా. క్రాంతి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ లు డా. ప్రసన్న లక్ష్మీ, శ్రీజ, కాంతారావు నాయక్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు మరియు సమాచార పౌరసంబంధాల శాఖ సిబ్బంది, తదితరులు..

## పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ: పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు ఉచితంగా కోడెల పంపిణీ. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల కోడెలను అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని, కోడెలను సంరక్షించి..సాగు పనులకు వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.

వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు మంగళవారం కోడెల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై రైతులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.

ప్రభుత్వ విప్, కలెక్టర్ కు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి పుష్పగుచ్చం అందజేసి, స్వాగతం పలికారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి పత్రాలను అధికారులు తనిఖీ చేస్తుండగా, ప్రభుత్వ విప్, కలెక్టర్ పరిశీలించి..రైతులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి కోడెను కట్టే సంస్కృతి వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాలలో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ పరిధిలో అధునాతన సౌకర్యాలతో సువిశాల స్థలంలో గోశాల నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రూ.150 కోట్లతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కోడెలను రైతులు సంరక్షించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ రాధాభాయ్, ఆలయ ఇంచార్జి ఈఓ అంజనారెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా

వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిపై జగన్ విధ్వంసం... అమరావతిపై చంద్రబాబు విజయం

**డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



అమరాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలు చూస్తే జగన్ పాలన పూర్తిగా విధ్వంసానికి ప్రతీకగా నిలిచిందని, అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి పునర్నిర్మాణం విజయపథంలో దూసుకెళ్తోందని చైర్మన్ తెలిపారు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేయడం ప్రభుత్వం బాధ్యత అని, గత వారం రోజులుగా 5 కోట్ల మంది ప్రజలు ఆనందోత్సవాలతో పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో పార్లమెంట్, రాజ్యసభలో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, అయోధ్య రామమందిరం, వక్ఫ్ బిల్లు సవరణ, మతమార్పిడి వ్యతిరేక చట్టాలు వంటి అనేక అంశాలపై రాజకీయ పార్టీల మధ్య విభేదాలు వచ్చినా ఎక్కడా ఏకాభిప్రాయం రాలేదని అన్నారు. అయితే అమరావతి చట్టబద్ధత విషయంలో దేశంలోని 50కి పైగా రాజకీయ పార్టీలు మద్దతు తెలపగా కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించి పార్లమెంట్‌లో వాకౌట్ చేసిందని విమర్శించారు. తెలుగు జాతి రాజధాని అమరావతిపై జగన్మోహన్ రెడ్డికి ఉన్న కక్ష చరిత్ర చూస్తే అర్థమవుతుందని, చంద్రబాబు ఎప్పుడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా 5 కోట్ల మంది ఆంధ్రుల అభివృద్ధినే దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నష్టం జరగకుండా చివరి నిమిషం వరకు పోరాడిన నాయకుడు చంద్రబాబేనని గుర్తుచేసి, అడ్డగోలుగా రాష్ట్రాన్ని విడదీసి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రాంతాలు, వర్గాల మధ్య విభేదాలు రాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తీసుకొచ్చి, హైదరాబాద్‌లో 13 గంటల పాటు ఎమ్మెల్యేలతో చర్చలు జరిపి అందరి అభిప్రాయంతోనే అమరావతిని రాజధానిగా ప్రకటించారని తెలిపారు. ఆ సమయంలో వైసీపీ కూడా అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపిందని, "ఇక్కడే ఇల్లు కట్టుకుంటాను, రాజధానిని మార్చను" అన్న జగన్ అధికారంలోకి వచ్చాక మాట మార్చి అమరావతిని శ్మశానం, ఎడారి అంటూ దూషించారని, ఒక జాతి, కులంపై నీచ వ్యాఖ్యలు చేయించారని మండిపడ్డారు. అమరావతిలో అవినీతి జరిగిందని ఆరోపించినా ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారని, విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని, రాజధాని విషయంలో తొమ్మిది సార్లు మాట మార్చారని విమర్శించారు. అమరావతిని నమ్మి 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ కావడంతో ప్రభుత్వ ఖజానా నుంచి రూపాయి ఖర్చు అవసరం లేదన్నారు. 2014--2019 మధ్య టీడీపీ హయాంలో 54 వేల కోట్లతో ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేశామని, కానీ 2019లో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అప్పుల మయం చేసి అభివృద్ధిని పాతరేసారని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 18 నెలల్లోనే జగన్ చేసిన విధ్వంసాన్ని సరిచేసే పనులు ప్రారంభించి అమరావతి అభివృద్ధి, భోగాపురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్ట్ నిర్మాణం, కొత్త పెట్టుబడులు తీసుకువస్తున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్‌ను 18 నెలల్లో పూర్తి చేసి త్వరలోనే ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేస్తామని, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను 13 వేల కోట్లతో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లామని చెప్పారు. రాయలసీమలో లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోయిందని అబద్ధాలు చెప్పిన వైసీపీని తప్పుబట్టి, 18 నెలల్లోనే సీమలో 2,200 కోట్లతో పనులు చేపట్టి కుప్పం వరకు నీరు తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ప్రజల ఆనందాన్ని చెడగొట్టేందుకు "మావిగన్" అనే కొత్త నాటకంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, జగన్‌కు వైసీపీలోనే మద్దతు లేదని, ప్రజలు ప్రశ్నిస్తే రాజకీయాల్లో ఉండలేరని హెచ్చరించారు. అమరావతి తెలుగు ప్రజల భవిష్యత్తు అని స్పష్టం చేసిన ఆయన అమరావతిని ఆర్థిక శక్తిగా మార్చి అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తామని చైర్మన్ సూర్య నారాయణరెడ్డి తెలిపారు.

## ఆరోగ్యమే - మహాభాగ్యం...డాక్టర్ శ్రీలక్ష్మి

**మద్దికేర:ఉదయం న్యూస్:**



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీ లక్ష్మి,డాక్టర్ రాగిణులు ఆరోగ్య విద్య అవగాహన కార్యక్రమం మరియు ఆశాడే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని,మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని,ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశాభివృద్ధి సాధ్యమని, ప్రజారోగ్యంపై వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించాలని మంచి ఆహారపు అలవాట్లు పరిశుభ్రత పాటించేలా క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించాలని,ఆరోగ్యం కోసం కలిసికట్టుగా విజ్ఞానానికి అండగా నిలబడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి మన మనవడి పార్థివ దేహాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల( కలసపాడు)**



కలసపాడు మండలం సిద్ధమూర్తి పల్లె గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ మాజీ సర్పంచ్ పాలకొలను వెంకటరామిరెడ్డి గారి మనవడు పాలకొలను సాయి వినీత్ రెడ్డి గారు అనారోగ్యంతో తిరుపతి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు విషయం తెలిసిన వెంటనే వారి స్వగృహం కి వెళ్లి పార్తివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గురివిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్, మాజీ ఎంపీపీ సుధా రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ దేవసాని శ్రీనివాస్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ పురుషోత్తం రెడ్డి, జిల్లా సెక్రటరీ ఆక్టివేట్ చిత్తా రాజశేఖర్ రెడ్డి , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారులి

# ఏప్రిల్ 08,09 లలో జర్నలిస్టులకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణ

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి



వైఎస్ఆర్ కడప జిల్లా, ఏప్రిల్ 06: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లాలోని పాత్రికేయులకు ఈ నెల 08,09 తేదీలలో కడప సర్వజన ఆసుపత్రి రిమ్స్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ ల ఆరోగ్య భద్రతకు పెద్ద పేట వేస్తున్నదని, ఇందులో భాగంగా సర్వజన ఆసుపత్రి ( రిమ్స్) నందు జర్నలిస్ట్ లు, తమ కుటుంబ సభ్యులకు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ క్యాంప్ ఉ.9.00 గం.లకు ప్రారంభం అవుతుందని, వైద్య పరీక్షలకు హాజరగు వారు వాట్స్ అప్ నందు షేర్ చేసిన రిజిస్ట్రేషన్ ఫారం లింక్ నందు పాత్రికేయులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో అక్రెడిటేషన్ కలిగిన జర్నలిస్ట్ లు ఈ సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రక్త పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్ పరీక్షల కోసం, ఖాళీ కడుపుతో రావాలని, అలాగే గతంలో చేయించుకున్న వైద్య పరీక్షల రిపోర్ట్ ఏవైనా ఉంటే వాటిని తీసుకురావాలని సూచించారు. తేదీలు: ఏప్రిల్ 08,09 (రెండు రోజులుసమయం: ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2వరకువెన్యూ: కడప రిమ్స్,క్యాన్సర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,న్యూక్లియర్ మెడిసిన్ విభాగం

# విద్యార్థులు వసతులు సద్వినియోగం చేసుకోవాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్

ఏప్రిల్ –07, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే బాలికల రెసిడెన్షియల్ విద్యాలయంలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణ, తరగతి గదులు, కిచెన్ లో ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఏ ఏ వంటకాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తమ కుటుంబంలో పిల్లలకు ఆహార పదార్థాలు ఎలా సిద్ధం చేస్తారో అలాగే ఇక్కడ విద్యార్థుల కోసం వండాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. అన్ని పరీక్షలకు



సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. రైటింగ్ కూడా సాధన చేయాలని, వార్షిక పరీక్షల సమయానికి అనుగుణంగా ఇప్పుడు అదే సమయంలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాసేలా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి మార్కులు మీరు తర్వాత చదివే ఉన్నత తరగతులకు ఎంతో కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థులం దరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఏ నేపథ్యం నుంచి వచ్చినా.. ఇప్పుడు ఇష్టపడి సాధన చేయడం.. అన్ని సబ్జెక్టుల్లో రాణించడంతో వారి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థి వివిధ ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని, ఉన్నత స్థానాల్లో నిలవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

# మీడియా సంస్థలపై వైసీపీ దాడులు అనైతిక చర్య

గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 07 :



అమరావతిపై జగన్ వైఖరిని ప్రశ్నించినందుకు వైసిపి మాజీ మంత్రులు, రౌడీమూకలతో కలిసి ఏబీఎన్ సంస్థలపైకి దాడికి వెళ్లడం ఆ పార్టీ సంస్కృతికి నిదర్శనం హరి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సొంత మీడియాను అడ్డుపెట్టుకుని వైసీపీ అనైతిక చర్యలకు పాల్పడుతోంది అన్నారు. ప్రశ్నించినందుకు ఆంధ్రజ్యోతిపై దూషణలు చేయడం దారుణం. మీడియా సంస్థలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం మంచి పద్ధతి కాదు అని హితవు పలికారు. ఐదేళ్ల పాలనలో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ తో పాటు అనేక మీడియా సంస్థలపై వైసీపీ వేధింపులకు పాల్పడింది అన్నారు. కేసులు, దాడులు, ఒత్తిళ్లకు భయపడకుండా దశాబ్దాలుగా రాధాకృష్ణ మీడియా సంస్థలను విజయవంతంగా నడుపుతున్నారు అని అన్నారు. దాడులు, నిరసనలు, బెదిరింపులకు కాలం చెల్లిందని వైసీపీ తెలుసుకోవాలి అన్నారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న వార్తా సంస్థలు, పాత్రికేయులు ప్రజలకు నిజాలను తెలియజేయడం, సమాచారాన్ని అందించడం మరియు ప్రభుత్వ పనులను సమీక్షించడం లాంటి అనేక వార్తలను ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉన్న మీడియా సంస్థలపై దాడికి పాల్పడం అమానుషం అన్నారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించటంపై పులివెందుల ఎమ్మెల్యే జగన్ మావిగన్ అనే కొత్త పేరును తెరపై తీసుకువచ్చి రాష్ట్ర ప్రజల దృష్టితో పిచ్చోడిలా ఉన్నాడని, అనే మాటలు అనిపించుకున్న నేపథ్యంతో పాటు, రాష్ట్రమంతటా అమరావతి సంబరాలు చేసుకుంటున్న ఈ తరుణంలో ప్రజల దృష్టిని పక్కదారి పట్టించేందుకు ఏబీఎన్ సంస్థలపై దాడి చేయటం అనైతిక చర్య అని అన్నారు. ఐదేళ్లు వైసిపి నేతలు సొంత పత్రికను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష నేతలపై నిందారోపణలు చేయడం వారికి అవినీతి అంటగట్టే ప్రయత్నం చేసి అబాసు పాలయ్యారు అని అన్నారు. ఏబీఎన్ మీడియా సంస్థలపై దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కోరారు.

# పీఎం సూర్యఘర్ ఉత్సవ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఈ శ్యాం బాబు

## ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు సౌర విద్యుత్ సదుపాయం.

## 23.06 కోట్ల నిధులతో 2056 మంది లబ్ధిదారులకు సౌర విద్యుత్ సదుపాయం.

తుగ్గలి:ఉదయం న్యూస్:

ప్రధానమంత్రి సూర్యఘర్ ఉత్సవ్ ను కార్యక్రమాన్ని పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ శ్యాం బాబు మంగళవారం రోజున ప్రారంభించారు.తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామం నందు 23.06 కోట్ల అంచనా వ్యయంతో 2056 మంది ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా సౌర విద్యుత్ సదుపాయాన్ని అందించనున్న కేంద్ర ప్రభుత్వ పథక శిలాఫలకాన్ని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ప్రారంభించారు.అనంతరం ఈ పథకం ద్వారా మంజూరైన సోలార్ ప్యానల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శ్యాం బాబు మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ ఉత్సవ్ పథకాన్ని ప్రజలలోకి చేరవేసేలా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి అన్నారు. కేంద్ర



ప్రభుత్వం ఎస్సీ మరియు ఎస్టీ కుటుంబాలకు సబ్సిడీతో ఈ పథకాన్ని అమలు చేస్తుందని ఆయన తెలియజేశారు.ఆసక్తిగల ఎస్సీ,ఎస్టీ ప్రజలు సంబంధిత విద్యుత్ అధికారులను సంప్రదిస్తే ఈ పథకాన్ని వారికి మంజూరు చేస్తారని ఎమ్మెల్యే తెలియజేశారు.పీఎం సూర్యఘర్ పథకం వలన చాలావరకు కరెంటు చార్జీలు తగ్గుతాయని ఆయన తెలియజేశారు.ప్రజలకు ఈ పథకం పై అవగాహన కల్పించడం ద్వారా చాలామంది ఈ పథకం వైపు మొగ్గు చూపుతున్నారని విద్యుత్ అధికారులు తెలియజేశారు. కావున కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ విజయరాజు, పత్తికొండ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ మదన్మోహన్, తుగ్గలి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ సుజాత,పత్తికొండ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేశ్వర్ రెడ్డి, మద్దికేర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రాఫిక్ అహ్మద్,జొన్నగిరి వీఆర్వో కాశీ రంగస్వామి,పంచాయతీ కార్యదర్శి నారాయణ స్వామి,రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు,మాజీ సర్పంచ్ ఓబులేసు,ఉప్పర్లపల్లె సొసైటీ డైరెక్టర్ అప్పా వేణు, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,మధుబాబు,బీసీ మండల అధ్యక్షుడు కృష్ణ,విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి,మిద్దె వెంకటేశ్వర్లు, తిమ్మయ్య చౌదరి,ఎర్రగుడి వెంకట స్వామి,చంద్రశేఖర్ యాదవ్, హోటల్ మల్లి,నీలా మనోహర్,గిరిగేట్ల సత్య ప్రకాష్,లక్ష్మణస్వామి,జయరాముడు తదితర మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్, జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బ్రహ్మంగారిని దర్శించుకున్న జబర్దస్త్ బృందం

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాని అయినా జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని జబర్దస్త్ సద్దాం తో పాటు ఇతర సభ్యులు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వెంకటాద్రి స్వాముల వారిని కలిసి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో పాటు వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మఠాధిపతులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ మిత్రబృందంతో పాటు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నబోనాలలో చిరుతపులి దాడి

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్



ఏప్రిల్ 07 : రాజన్న సిరిసిల్ల జిల్లా 10వ వార్డు పరిధిలోని చిన్నబోనాల ప్రాంతంలో దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి బోనాల ముత్యంరాజు అనే రైతుకు చెందిన సుమారు రూ.30 వేల విలువ గల దూడపై చిరుతపులి దాడి చేసి చంపింది. పశుపోషణపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతుకు పెద్ద నష్టంగా మారింది. బాధిత రైతుకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని స్థానికులు కోరుతున్నారు.దాడి సంఘటన చూసిన రైతులు పరిసర ప్రాంతాల రైతులు పశువుల కాపరులు, గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# 12న ఆదర్శ పాఠశాలలో 6 వ తరగతి ప్రవేశ పరీక్ష.

ఉదయం న్యూస్ రుద్రవరం.




రుద్రవరం ఆదర్శ పాఠశాలలో ఈనెల 12న 6వ తరగతిలో చేరేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సంగెపు నాగేశ్వర రావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రవేశ పరీక్ష 12న ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు కేంద్రానికి కనీసం అరగంట ముందుగానే చేరుకోవాలని సూచించారు.

పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఏపీ వెబ్‌సైట్‌లో ఈనెల 5వ తేదీ నుంచి అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. లేని పక్షంలో హాల్ టికెట్ వివరాల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు.

హాల్ టికెట్ అవసరమైన విద్యార్థులు పాఠశాల పనివేళల్లో పాఠశాలను సంప్రదించాలని సూచించారు.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచుల సేవలు వెలకట్టలేనివి

## మద్దికేర,యడవలి సర్పంచ్‌లను సన్మానించిన బీజేపీ నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి.

మద్దికేర:ఉదయం న్యూస్:



గ్రామాల అభివృద్ధి కొరకు సర్పంచులు చేసిన సేవలు వెలకట్టలేనివని పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు. మంగళవారం రోజున పత్తికొండ నియోజకవర్గం నందు బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నవీన్ రెడ్డి మద్దికేర మండల పరిధిలోని గల మద్దికేర గ్రామ సర్పంచ్ బండారు సుహాసిని,యడవలి గ్రామ సర్పంచ్ గౌరవ నల్లవాడు వారం సాల జయరాముడు లను శాలువాతో వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్‌ల సేవలను ప్రశంసిస్తూ వారికి శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా తుగ్గలి నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని,గ్రామ స్థాయిలో సమస్యలను పరిష్కరించడంలో వారు ముందుండాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో సర్పంచ్‌లు ముఖ్య పాత్ర పోషించాలని ఆయన తెలియజేశారు.మద్దికేర మండల అభివృద్ధికి బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని,ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ తరపున పూర్తి మద్దతు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.రాబోయే రోజుల్లో పత్తికొండ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేయడం కోసం ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హోళగుంద మండల సర్పంచులకు ఘనంగా సన్మానం.




హోళగుంద,ఉదయం న్యూస్:

ఇటీవల సర్పంచుల పదవీకాలం ముగిసిన హోళగుంద మండల సర్పంచులను ఎంపీడీఓ విజయలలిత,డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి ఘనంగా సన్మానించారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో హోళగుంద మండల సర్పంచులకు శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు.అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ,గ్రామాల్లో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ముందుండి పని చేశారని కొనియాడారు.ఇంకా భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుండాలని తెలిపారు.ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ఆయా గ్రామాల సర్పంచులు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్, పంచాయితీ సెక్రటరీలు రంగస్వామి షఫీ నాగరాజా రామాంజనేయులు ఉమామహేశ్వరి రాజ్ కుమార్ నాగరాజా లోకేష్ ఎంపీపీ తనయుడు ఈసా, జడ్పీ వచ్చాను బావ ఎంపీటీసీలు శివన్న మల్లయ్య లక్ష్మీకాంత్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# విజయ దుర్గమ్మ ఆలయంలో కాలసర్ప దోష నివారణ (రాహుకేతు) పూజలు

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి



మహాదుర్గ,మహాలక్ష్మి, మహాసరస్వతి స్వరూపిణి అయిన శ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి ఆలయంలో మంగళవారం రాహు కేతు పూజలు ఘనంగా నిర్వహించారు నవగ్రహాలు జగన్మాత శ్రీ విజయ దుర్గా దేవి ఆధీనంలో ఉంటాయి కనుక ఈ అమ్మవారి ఆలయంలో రాహు కేతు పూజలు నిర్వహించి అమ్మవారికి ప్రీతికరమైన రెండు నిమ్మ దీపాలను వెలిగించి పూజలు చేస్తే ఆ అమ్మవారి అనుగ్రహంతో తాము కోరుకున్న కోరికలను వెను వెంటనే నెరవేరుతున్నాయని వందలాదిగా వచ్చిన భక్తులు తెలియచేసారు మంగళవారం కావడంతో అమ్మవారి కి వేకువ జామున ప్రత్యేక అభిషేకం నిర్వహించారు అనంతరం అమ్మవారికి షోడశోపచార పూజలు నిర్వహించి,అమ్మ వారి దర్శనం అందించారు అర్చకులు అలాగే మాధ్యమం 3 నుండి 4.30 వరకు వేలాదిగా తరలి వచ్చి న భక్తులచే రాహుకేతు పూజలు నిర్వహింప చేశారు

# అంకుర్ లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి.



సొంత ఇంటి కల నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు.లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి అభినందించిన ఎమ్మెల్యే.ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కల సహకారం కోసం ఎదురుచూస్తున్న ఆ కుటుంబాలకు నేడు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి వారి కొంత ఇంటి కలను సహకారం చేసింది నేటి కాంగ్రెస్ సర్కార్ మంగళవారం వనపర్తి మండలం గుంటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుని గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారుల ఇళ్లకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వెళ్లారుఈ సందర్భంగా అంకుర్ గ్రామానికి చెందిన.భాగ్యలక్ష్మి భీష్ముడుకొండకింది శారద శేఖర్ రెడ్డి కావేరి వెంకటేశ్వర్ రెడ్డి నిర్మల శేఖర్ రెడ్డి మాధవి ముత్యాలు.కుటుంబాలకు సంబంధించిన దంపతులకు నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హాయంలో సొంత ఇల్లు కట్టుకోలేక పాత ఇళ్లల్లో ఇబ్బందులు పడ్డామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత ఇంటి కల సహకారం అయ్యిందని,తమ కల సహకారం చేసిన ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, తమ ఇంటి పెద్ద కొడుకు లాగా తన సొంత అన్నలాగా సమావేశాలకు హాజరై మాకు నూతన వస్త్రాలను అందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు, గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్**



ఏప్రిల్ 07 : శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మంగళవారం రోజున ఉదయం సిరిసిల్ల పట్టణంలోని సిక్ వాడలో డీఎస్పీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు,నంబర్ ప్లేట్లు లేని 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న బోయిని శ్రీనివాస్, బల్విర్ సింగ్ చందర్ సింగ్‌లపై కేసులు నమోదు చేసి 14 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు .ప్రజల రక్షణతో పాటు వారికి భద్రతాభావం (గావఅంవ శీట గావఎబతీఱఎ) కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాంతాల్లోకి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయాలు కూడా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు..ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వంటి అంశాలపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అలాగే స్వీయ రక్షణ కోసం కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భద్రతా పరమైన అంశాల్లో మరియు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ఎవరైనా ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని డిఎస్పీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు శ్రీకాంత్,ఉపేందర్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బద్వేల్ లో గందరగోళంగా మారిన రామకృష్ణ కళ్యాణ్ మండపం గత రెండు దశాబ్దాలు పైగా వివాదంలో కళ్యాణ మండపం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణం రాధాకృష్ణ నగర్ లో రాధాకృష్ణ కళ్యాణ మండపం ను అక్రమంగా ఆక్రమించి డబ్బులను ఆస్వాదిస్తున్న బొల్లు భాస్కర్ కుటుంబం.శివాలయం రూట్లో ఉన్నటువంటి రాధాకృష్ణ కళ్యాణమండపం సంరక్షణ కోసం కుంకుల రాంబాబు కి జిపిఏ ఇచ్చినందున అతనే కళ్యాణ మండపంను పెళ్లిళ్లకు ఫంక్షలకు పర్మిషన్ లు ఇస్తూ రాధాకృష్ణ కట్టినటువంటి ఇళ్లను బాడుగలకు ఇచ్చి ఉండంగా అద్దెదారులు ఖాళీ చేసినందున ఖాళీ అయిన ఇంటిని వాళ్ళ అల్లుడు అయినా నాగార్జునకు కాళీ చేసిన ఇళ్లకు తాళం వేసి రమ్మని చెప్పగా కాళీ అయిన ఇళ్లకు తాళాలు వేస్తున్నప్పుడు బొల్లు భాస్కర్ తమ్ముడు దిలీప్ కుమార్ అనే వ్యక్తి కొడవలితో అతన్ని చంపబోవుగా నాగార్జున స్నేహితుడు వరుణ్ కుమార్ రెడ్డి చేయి అడ్డుపెట్టగా అతనికి రక్త గాయాలైనవి లేదంటే దిలీప్ నాగార్జునను నరికి హత్య చేసిండేవాడు. ఈ ఆస్తికి సంబంధించి బొల్లు భాస్కర్ వద్ద ఉన్న వీలునామా స్టాంప్ పేపరు ఫేక్ అని ఎవరి వద్ద నుంచి అయితే కొనుగోలు చేశానని చెప్తున్నాడు అతను ఆ అగ్రిమెంట్లు బొల్లు భాస్కర్ కు అమ్మలేదని రాధాకృష్ణ ఎవరో నాకు తెలియదని రాధాకృష్ణ ఆస్తిని కాచేయడానికి దొంగ వీలునామా తయారు చేశారని స్టాంప్ వెండర్ కోర్టులో జడ్జి ముందర వాంగ్మూలం ఇచ్చినట్టు తెలియపరచబడినది. మంగళవారం బద్వేల్ లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో రాధాకృష్ణ స్వయాన చెల్లెలు కృష్ణకుమారి మాకు బొల్లు భాస్కర్ కి ఎటువంటి సంబంధం లేదు ఎటువంటి రక్తసంబంధం లేదు. అటు ఇటు ఏడు తరాలుగా మాకు వాళ్లకు ఎటువంటి సంబంధం లేదు. రాధాకృష్ణ కళ్యాణమండపం పెట్టినప్పుడు కేవలం వాచ్మెన్ గా బుల్లు భాస్కర్ కుటుంబం పనిచేసే వాళ్లు. రాధాకృష్ణ చనిపోయినప్పుడు ఆ విషయాన్ని బంధు వర్గాన్ని కూడా తెలియజేయకుండా అతని ధ్యాన మందిరంలో ఉన్నటువంటి విలువైన అగ్రిమెంట్లను, బంగారును, వెండి విగ్రహాలను, రిజిస్టర్ కాగితాలను, బాండ్లను ప్రతి వస్తువును ధ్యాన మందిరాన్ని పగలగొట్టి అందులో ఉన్న వీటన్నిటిని తీసివేసి బంధువర్గం వచ్చేసరికి ఖాళీ చేశారు. ఈ విషయాన్ని అన్నదమ్ములు అక్క చెల్లెలు బద్వేల్కొచ్చి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం కూడా జరిగినది. రాధాకృష్ణ చనిపోయినప్పుడు వీళ్ళు నామదారులు కావున అంతక్రియలో కూడా ఈ బొల్లు భాస్కర్ కుటుంబం మోడీ వాళ్లు కనుక రాధాకృష్ణ అంత్యక్రియలలో ఎటువంటి కార్యక్రమానికి వీళ్ళు హాజరు కాలేదుఎటువంటి కార్యక్రమానికి వీళ్ళు హాజరు కాలేదు. కానీ ఇప్పుడు మాకు రక్తసంబంధం అని చెప్పుకుంటున్నారు. కేవలం ఈ ఆస్తిని వారు కాజేయటానికి మాత్రమే ఆయన పేరును వాడుకుంటున్నారు. రాధాకృష్ణకి స్వయాన బంధువు అయినటువంటి హరిప్రసాద్ ఈ యొక్క ఆస్తి విషయంలో పాల్గొన్నందుకు ఇప్పుడున్న కూటమి ప్రభుత్వానికి వీళ్లు చెడ్డ పేరు తెచ్చే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వానికి సంబంధం లేదు ఇది కేవలం హరిప్రసాద్ వ్యక్తిగత కుటుంబ విషయము మాత్రమే. కోర్టు లు అన్న , న్యాయవాదులన్న అందరికీ మాకు చాలా గౌరవము.

# జనగణన పూర్తయ్యేదాకా ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం ?

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

దేశవ్యాప్తంగా ఈ నెల ఒకటో తేదీ నుంచి జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలపై నిషేధం విధించాలని కేంద్ర హోం శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. జనగణన రెండు దశల కార్యక్రమాలన్నీ పూర్తికావడానికి 2027 మార్చి 31 వరకు కేంద్రం గడువు విధించింది. ప్రతి రాష్ట్రంలో పెద్దసంఖ్యలో ఉద్యోగులకు జనగణనకు అవసరమైన శిక్షణ ఇప్పటికే ఇస్తున్నారు. తెలంగాణలో 85 వేల మందికిపైగా ఉద్యోగులు ఈ కార్యక్రమం కోసం ఎంపికయ్యారు. వీరికి దశలవారీగా శిక్షణ ప్రారంభమైంది. వీరు వచ్చే నెల 11 నుంచి జూన్ 9 వరకు మొదటిదశ కింద ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారు. ఈ తేదీలకు పక్షం రోజుల ముందే అంటే ఈ నెలాఖరు నుంచే ఆన్లైన్లో కుటుంబ వివరాల నమోదుకు అవకాశం ఇవ్వనున్నారు. తిరిగి 2027 ఫిబ్రవరి, మార్చిలో రెండోదశ కింద ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు చేయాలి. జనాభా లెక్కల సేకరణ రాజ్యాంగబద్ధమైన విధుల కిందకు వస్తుందని, 1948, 1990లో జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం జనగణన పూర్తయ్యే వరకు ఉద్యోగులను బదిలీ చేయకూడదని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అన్ని రాష్ట్రాలకు జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కూడా బదిలీలపై నిషేధం విధిస్తూ మళ్లీ ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుందని జనాభా లెక్కల విభాగం అధికారులు తెలిపారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థి చనిపోవడం దురదృష్టకరం

**విధులపట్ల నిర్లక్షంగా వ్యవహరించిన విద్యుత్ అధికారిని సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలి.**

**ఆశ్రమంలో భద్రత, పర్యవేక్షణ,చర్యలు చేపట్టాలి.**

**మృతుడి కుటుంబానికి 50,లక్షల ఆర్థిక సాయం అందజేయాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లి గ్రామం వద్ద ఉన్న శ్రీ అచలానంద ఆశ్రమం వద్ద 33 లెవెన్ కేవీ విధ్యుత్ వైర్ కారణంగా మరణించిన కార్తీక్ మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మండల కమిటీ సభ్యులు సానా గోవిందస్వామి, రెబ్బ నరసింహులు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు రాహుల్ బృందం సందర్శించి మృతదేహానికి నివాళి అర్పించి కార్తీక్ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్ మాట్లాడుతూ.... ప్రకాశం జిల్లా, దర్శి మండలం బోట్లపాలెం గ్రామానికి చెందిన కార్తీక్ అనే విద్యార్థి అచలానంద ఆశ్రమంలో ఉంటూ బ్రహ్మంగారిమఠంలో ఉన్న దీప్తి ప్రైవేట్ హై స్కూల్ నందు 8వ తరగతి చదువుకుంటున్నాడని సోమవారం రాత్రి స్నానానికి వెళ్లిన కార్తీక్ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా క్రిందకు వేలాడుతున్న 33 లెవెన్ కె.వి వైర్లను తగులుకొని మరణించడం దురదృష్టకరమని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకొని తన కుటుంబానికి అండగా నిలవాల్సిన విద్యార్థి అధికారుల నిర్లక్ష్యానికి బలి కావడం బాధాకరమని వారి ఆందోళన వ్యక్తం చేశారు. పేదరికం కారణంగా అచలానంద ఆశ్రమంలో ఉంటూ అక్కడ సేవ చేస్తూ రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలకు చెందిన 23 మంది విద్యార్థులు బ్రహ్మంగారిమఠంలో చదువుకుంటున్నారని వారి ఆలనా పాలన ఆశ్రమ నిర్వాహకులు చూస్తున్నారని వారు గుర్తు చేశారు. ఆశ్రమం దగ్గర ఏర్పాటు చేసిన కులాయి దగ్గర స్నానం చేసి వస్తానని వెళ్లిన కార్తీక్ కేవలం అధికారుల నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యం కారణంగానే మరణించారని వారు ఆరోపించారు. నీటి కులాయికి 15,20 అడుగుల దూరంలోనే 33 11 కేవీ వైర్లు కేవలం ఏడు అడుగుల ఎత్తులో కిందికి వేలాడుతున్నాయని ఆశ్రమ నిర్వాహకులు అనేకమార్లు సంబదిత విద్యుత్ ఏఈ గారి దృష్టికి తెచ్చిన సమస్యను పరిష్కరించకపోగా నిర్లక్ష్యంగా దాటవేశాడని ఆశ్రమంలో పనిచేస్తున్న పలువురు సిబ్బంది తెలిపారని వారన్నారు. అక్కడ వేలాడుతున్న విద్యుత్ వైర్లు ఏ రకంగా ఎవరికీ ఉపయోగంలో లేవని అటువంటి వైర్లను తొలగించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థి మరణానికి కారణమైన సంబంధిత అధికారిని సస్పెండ్ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# నరసరావుపేటలో క్రికెట్ బుకీలు అరెస్ట్

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 07 :**



పల్నాడు జిల్లా నరసరావుపేటలో క్రికెట్ బుకీలును పోలీసులు అరెస్టు చేశారు. పట్టణంలోని ఐలా బజార్‌లో క్రికెట్ బెట్టింగ్ జరుగుతోందని పోలీసులకు రాబడిన సమాచారం తో క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఆరుగురు ని అరెస్టు చేశారు. బెట్టింగ్ ముఠా సభ్యులు షేక్ ఖాసీం, షేక్ మస్తాన్ వలీ, షేక్ రఫీ జాన్, పసుపులేటి నాగరాజు, శిఖా చక్రవర్తి, పతేలా వెంకటేశ్వరరావు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.4.58 లక్షల నగదు, ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బెట్టింగ్ ముఠాను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులకు డీఎస్పీ హనుమంతరావు బహుమతులు అందజేశారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన: అడిషనల్ కలెక్టర్

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్లో మంగళవారం పలు 10వ తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం తనిఖీ చేశారు. తిరుమల్ నగర్ లోని తెలంగాణ మైనారిటీ బాలికల స్కూలు 2 , కోతి రాంపూర్ లోని సవరన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించారు. పరీక్షల నిర్వహణ విద్యార్థుల హాజరు అంశాలపై విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు.

# రాష్ట్రానికి మార్గదర్శకంగా అన్నమయ్య జిల్లా

**రాయచోటి, ఏప్రిల్ 7:(ఉదయం ప్రతినిధి)**



జిల్లాలో నీటి భద్రత సాధనలో "జలధార" కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా అమలు చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కృషిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. మంగళవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్) లో గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థల్లో ఉపరితల మరియు భూగర్భ జల వనరుల స్థిరత్వం (సోర్స్ సస్టైనబిలిటీ) అంశంపై నిర్వహించిన ఒక రోజు వర్క్‌షాప్‌లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సుకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. జిల్లాలో అమలు చేసిన జలధార ప్రాజెక్టుపై సదస్సులో కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి అందరికీ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ.అన్నమయ్య జిల్లాలో అమలు చేసిన జలధార ప్రాజెక్టు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.జలధార ద్వారా కరువు ప్రభావిత ప్రాంతమైన అన్నమయ్య జిల్లాలో నీటి వనరుల అభివృద్ధి సాధ్యమైందని, నీటి సంరక్షణలో విప్లవాత్మక మార్పు వచ్చిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రధానంగా కేవలం 5 నెలల్లోనే భూగర్భ జలాలు 8.59 మీటర్లు పెరగడం, 962 మైనర్ ఇరిగేషన్ చెరువుల పునరుద్ధరణ, సుమారు 20,000 ఎకరాల భూభాగానికి నీటి రీచార్జ్, గ్రామీణ, పట్టణ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం... ఇవి జలధార విజయానికి నిదర్శనాలని పేర్కొన్నారు.కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలుఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ...
జలధార ప్రాజెక్టును అంకితభావంతో అమలు చేసి, కరువు జిల్లాను నీటి భద్రత దిశగా తీసుకెళ్లిన కలెక్టర్ నిశాంత్ కుమార్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
ఈ విజయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి మార్గదర్శకంగా తీసుకోవాలని సూచించారు.
అలాగే కార్యక్రమంలో పాల్గొన్న నిపుణులు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు జలధార ప్రాజెక్టును బాగా స్టడీ చేసి రాష్ట్రవ్యాప్తంగా నీటి సంరక్షణ చర్యలు ప్రభావంతంగా అమలయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు.
జలధార అమలు -- సమగ్ర ప్రణాళికసదస్సులో కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో బేసిన్ ఆధారిత నీటి సంరక్షణ విధానాన్ని అనుసరించి, నదీ పరివాహక ప్రాంతాలను గుర్తించి, మిగులు నీటిని లోటు ప్రాంతాలకు మళ్లించే చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రధానంగా పెన్నా నది పరివాహక ప్రాంతం, చెయ్యేరు, పాపాగ్ని ఉపనదుల వినియోగం, 49 ఉప పరివాహక ప్రాంతాల గుర్తింపు
532 కాస్కేడ్స్ ద్వారా 382 చెరువుల అనుసంధానం, 962 ఎండిపోయిన చెరువుల పునరుద్ధరణ, ఉపాధి హామీ పథకం ద్వారా విస్తృత పనులు తదితర చర్యల వల్ల వృథాగా పోయే నీటిని సమర్థంగా వినియోగించగలిగామని వివరించారు. వేల కోట్ల వ్యయం అవసరమయ్యే భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు బదులుగా, అందుబాటులో ఉన్న వనరులతోనే 3-4 టీఎంసీల నీటిని వినియోగంలోకి తీసుకురాగలిగామని కలెక్టర్ తెలిపారు.ఈ అవగాహన సదస్సులో జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాన్గల్ రోడ్డు, పెబ్బేర్ రోడ్డు వెడల్పు ఎక్కడ?... ఎప్పుడు?.. చేస్తారా?.. చెయ్యరా?... అధికారులకు ప్రజాప్రతినిధులకు అఖిలపక్ష ఐక్యవేదిక సూటి ప్రశ్న?

**ఉదయం న్యూస్ వనపర్తి..**




వనపర్తి లో ఈరోజు ఉదయం రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర కారు యాక్సిడెంట్ అయ్యింది దానికి కారణం రోడ్డు చిన్నగా ఉండడమే. వనపర్తి లో గోపాల్పేట రోడ్డు, చిట్యాల రోడ్డు నుండి రాజీవ్ చౌక్ వరకు గత ప్రభుత్వంలో 80 శాతం పూర్తయిన రోడ్డు వెడల్పు, ఆ తరువాత ముందడుగు వేయలేదు. పట్టణంలో ప్రతినిత్యం రోడ్డు వెడల్పు కాక ప్రజల ఇబ్బంది పడుతున్నారు. ఎమ్మెల్యే రెండు సంవత్సరాలుగా రోడ్డు వెడల్పు చేస్తాము అంటూ వాకింగ్ చేస్తూ చెబుతూ వస్తున్నారు, కానీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు కనుక జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే పాన్గల్ రోడ్డు, పెబ్బేర్ రోడ్డు ను వెంటనే వెడల్పు చేసి వారికి సంపూర్ణ నష్టపరిహారం ఇచ్చి ప్రజలకు మేలు చేయగలరని అభ్యర్థిస్తున్నాము.డా" సతీష్ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వనపర్తి.

# బీరవోలు మాజీ సర్పంచ్ అంగ ఎలిసాకు ఘన సన్మానం.



**ఉదయం న్యూస్ రుద్రవరం.**

రుద్రవరం మండలంలోని బీరవోలు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అంగ ఎలిషానకు ఘన సన్మానం జరిగింది. గత 5 సంవత్సరాల పాటు గ్రామ సర్పంచ్ గా విధులు నిర్వహించి తనకంటూ మంచి గుర్తింపును తెచ్చుకొని గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. నిరంతరం గ్రామ ప్రజలకు త్రాగునీరు, ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు, వీధిలైట్లు ఏర్పాటు అంతర్గత రోడ్లతోపాటు సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించారు. ఆయన గ్రామ మాజీ సర్పంచ్ గగ్రామానికి చేసిన సేవలకు గుర్తింపుగా నాయకులు గ్రామ పెద్దలు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంగరాజు కుమార్, శేషన్న, పుల్లారెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, లక్ష్మయ్య సి వెంకటేశ్వర్లు, శేఖర్ రెడ్డి నాగిరెడ్డి, ఎంవెంకటేశ్వర్లు, తోపాటు పలువురు గ్రామ పెద్దలు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి సన్నిధిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**




కలియుగ కాలజ్ఞానీ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని మంగళవారం ఉదయం ప్రొద్దుటూరులోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం చైర్మన్ శ్రీ నరసింహారాజు స్వామి వారిని దర్శించుకున్నారు.ఆయన రాక సందర్భంగా బ్రహ్మంగారిమఠం నిర్వాహకులు సాగర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారితో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి చరిత్ర గురించి తెలుసుకున్నారు.ఈయన వెంట బ్రహ్మంగారిమఠం తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# నేటికీ తిరుమల ఉచిత అన్నదాన సత్రానికి 40 ఏళ్లు!!

**తిరుపతి ప్రతినిధి, ఉదయం న్యూస్**



తిరుమల లో నాడు ఎన్టీఆర్ హయాంలో అన్నదానం సత్రం ప్రారంభం.
87 ఏళ్ల వయస్సులో 1881లో తుదిశ్వాస విడిచిన తరిగొండ వెంగమాంబ భక్త కవయిత్రి. తిరుపతి శ్రీవేంకటేశ్వరుని భక్తురాలు. స్వామి ఏకాంత సేవలో పాల్గొనడానికి,రాత్రి చివరి హారతి ఇవ్వడానికి ఆమెకు ప్రత్యేక అనుమతి ఉండేది. తిరుపతికి వచ్చిన భక్తులకోసం ఆమె అన్నదాన కార్యక్రమం నిర్వహించేవారు.
ఆ సాంప్రదాయాన్ని పునరుద్ధరించి,తిరుమలలో భక్తులకు ఉచిత అన్నదాన పథకం ప్రారంభించారు రామారావు గారు. పథకానికి విరాళాలు ఇవ్వమని ఆయన కోరినప్పుడు మద్రాసుకు చెందిన ఎల్.వి.రామయ్య ముందుగా స్పందించి 10 లక్షల రూపాయలు ఇచ్చారు.మాన్ సింగ్ చారిటీస్ వారు 20 లక్షలు విరాళంగా ఇచ్చారు.
ఆ విధంగా 1985 ఏప్రిల్ 6న ప్రారంభమైన నిత్య అన్నదాన పథకం మూల నిధి ప్రస్తుతం రూ 2,200 కోట్లు దాటింది.నాడు 2 వేల మందితో ప్రారంభమై నేడు రోజుకు లక్ష మంది భక్తులకు అన్నవితరణ చేసే స్థాయికి అభివృద్ధి చెందింది ట్రస్ట్,ఈ పథకాని 2014 లో శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ గా పేరు మార్చిన టీటీడీ..
అత్యధికంగా 9.7 లక్షల మంది దాతలు కలిగివున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్,ఒక్కరోజు అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చు రూ 44 లక్షలు రూపాయలు అవుతుంది.

# మాజీ మంత్రి హరీశ్ రావు హౌస్ అరెస్ట్!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మాజీ మంత్రి హరీశ్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆయన పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణపై బాధిత రైతులను కలిసేందుకు వెళ్లడాన్ని అడ్డుకున్నారు. ఈ మేరకు హరీశ్ రావు నివాసం వద్ద భారీ పోలీస్ బలగాలు మోహరించారు. అలాగే మాజీ మంత్రి సబితతో పాటు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల పలువురు బీఆర్ఎస్ నేతలను కూడా గృహ నిర్బంధం చేశారు. భూములు కోల్పోతున్న రైతుల ఆవేదనను వినేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నేతలను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని హరీశ్ రావు విమర్శించారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంMLA మేఘారెడ్డి.

**ఉదయం న్యూస్ వనపర్తి..**



ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తోందని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు. కల్యాణ లక్ష్మి చెక్కులు. షాది ముబారక్ చెక్కులను ఎప్పటికప్పుడు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తూ వారికి ఎంతో తోడ్పాటును అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నిరుపేదల అభ్యున్నతి కోసం ఎంతగానో పాటుపడుతుందన్నారు. ఒక్కో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు చెల్లించి వారి సొంతింటి కల నెరవేరుస్తుందని. దాంతో ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక నానా ఇబ్బందులు పడిన నిరుపేదలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సొంత గూడు ఏర్పాటు చేసుకున్నామని ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే రేషన్ కార్డు లేని ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు ఇచ్చి వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తూ నిరుపేదల ఆకలి తీరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గం పరిధిలోని 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలకు సంబంధించి 178 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబా రక్ లబ్ధిదారులకు ఆయన ఒక లక్ష 16 రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అధికారు లు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. వనపర్తి పట్టిన కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల ( ఎస్ ఏ కాశి నాయన )**




ఆరోగ్యమే మహాభాగ్యం...మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది.
ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగాప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునిశారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరుకుంటున్నాను. శుభ్రత పాటిద్దాం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుందాం నిత్య వ్యాయామం అలవాటు చేసుకుందాం మనమందరం ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బలంగా ఉంటుంది ఈ కార్యక్రమంలో బద్వేల్ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## మంత్రి ఫరూక్ కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర దంపతులు

**నంద్యాల,ఆళ్లగడ్డ,చాగలమర్రిలో గ్రంథాలయాలను తనిఖీ చేసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ ను ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,తుగ్గలి మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి లు మంగళవారం రోజున నంద్యాల లోని మంత్రి ఫరూక్ నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ నాగేంద్ర దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి కొత్తూరు సుబ్రమణ్య స్వామి ప్రతిమను అందజేశారు. ఉమ్మడి జిల్లాల యందు గ్రంథాలయాల అభివృద్ధి కొరకు కృషి చేయాలని, రానున్న రోజులలో గొప్ప అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు కల్పిస్తారని మంత్రి ఫరూక్ తెలియజేసినట్లు గ్రంథాల సంస్థ చైర్మన్ నాగేంద్ర తెలియజేశారు. పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని ముఖ్యమంత్రి చంద్రబాబు,విద్యాశాఖ మంత్రి లోకేష్ లు గుర్తిస్తారని మంత్రి ఫరూక్ తెలియజేశారన్నారు. అనంతరం ఆయన నంద్యాల జిల్లాలో గల నంద్యాల,ఆళ్లగడ్డ,చాగలమర్రి లో గల గ్రంథాలయాలను తనిఖీ చేసి,పలు రికార్డులను గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర పరిశీలించారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధుల ద్వారా,సెస్సు ల ద్వారా,సిఎస్ఆర్ ఫండ్ ల ద్వారా చక్కటి లైబ్రరీ హాల్,నూతన లైబ్రరీ భవనాలను నిర్మించడానికి ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను కూడా గ్రంథాలయాల యందు అందుబాటులోకి తీసుకువస్తామని ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు దమ్ము, ధైర్యం ఉంటే మావిగన్ పై ఐవిఆర్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి.

**భూతుల కిట్టు వైయస్సార్ సిపి శ్రేణుల భార్యలపై రోత రాతలు రాస్తే గుణపాఠం తప్పదు.**

**చంద్రబాబు... ఏబీఎన్ రాధాకృష్ణలపై వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం ధ్వజం.**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



అతి తక్కువ ఖర్చుతో, రాజధానిని వేగవంతంగా అభివృద్ధి చేసేందుకు వై.ఎస్ జగన్ వదిలిన రామబాణం... తారక మంత్రం 'మావిగన్'అని అలాంటి గొప్ప ప్లాన్ పై కనీసం రాష్ట్ర ప్రజల, మేధావుల అభిప్రాయాలను తెలుసుకోకుండా వైయస్సార్ సిపి చీఫ్, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పై ట్రోల్స్ చేయడం, నీచ విమర్శలు, రోత రాతలు రాయడం సిగ్గుచేటని... టిడిపి అభ్యర్థుల ఎంపికకు, ప్రజాభిప్రాయ సేకరణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ (ఐవిఆర్) ను ఉపయోగిస్తారని, అదే తరహాలో దమ్ము, ధైర్యం ఉంటే మావిగన్ పై ఐవిఆర్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సవాల్ విసిరారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టు లోని ఆయన స్వగృహంలో మంగళవారం ఉదయం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ... వై.ఎస్ జగన్ మీ భార్యలు మీ భార్యలు కారని చెబితే గుడ్డిగా నమ్మి కట్టుకున్న ఇల్లాలిని వదిలి, చెల్లిగా భావించి, మళ్లీ పెండ్లి సంబంధాలను చూడడానికి వెనుకాడని వెన్నుముక లేని బ్యాచ్ వైయస్సార్ సిపి లో తయారైందని బూతులు కిట్టు (ఏబీఎన్ రాధాకృష్ణ) మాటలు మహిళల ఆత్మగౌరాన్ని దెబ్బతీశాయని, ఇలాంటి నీచ, నికృష్ట భాష వాడిన బూతుల కిట్టుకి వైయస్సార్ సిపి శ్రేణులు, మహిళలు గుణపాఠం చెబుతారని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. చంద్రబాబు,ఎల్లో మీడియా ప్రత్యేక హోదా ఇవ్వలేదని నాడు ప్రధాని నరేంద్ర మోడీని నీచ భాషలతో తిట్టి, 2024 ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకున్నారని... మరి బిజెపి రాష్ట్రానికి ఏమిచ్చిందని ఆయన సూటిగా ప్రశ్నించారు. టిడిపి శ్రేణులు, ఎల్లో మీడియా నాడు చంద్రబాబు చెబితేనే నరేంద్ర మోడీని నీచంగా తిట్టారని... నేడు మళ్లీ చంద్రబాబు చెబితేనే ఆహా, ఓహో, అద్భుతం, మహాద్భుతం అంటూ చిడతలు వాయిస్తున్నారన్నారు. మరి దీనిపై వారంతపు పలుకుల్లో బూతుల కిట్టు టిడిపి శ్రేణుల్ని, చంద్రబాబును విమర్శించే దమ్ము, ధైర్యం ఉందా? అని ఆయన మరోసారి సవాల్ విసిరారు. లేకుంటే వైయస్సార్సీపి శ్రేణులకు, వై.ఎస్ జగన్ కు ముఖ్యంగా మహిళలకు బూతుల కిట్టు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర ప్రజల దృష్టిలో చరిత్ర హీనునివి కాక తప్పదని ఆయన హెచ్చరించారు. బూతుల కిట్టు జగన్ ను తక్కువగా అంచనా వేస్తున్నారని, భారతదేశంలోని అతి పెద్ద పార్టీ అయినా కాంగ్రెస్ ను,కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీని ఎదిరించి, 16 నెలలు జైలు జీవితం అనుభవించి మళ్లీ తిరిగి లేచిన కెరటంలా ముఖ్యమంత్రి అయిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనిని గుర్తించి ఏబీఎన్ రాధాకృష్ణ మసలుకోవాలని ఆయన హితవు పలికారు. జగన్ అధికారంలో ఉన్నా... లేకున్నా జనం ప్రభంజనంలా జగన్ వెంటే నడుస్తున్నారని... జగన్ ఓడినా ఒంటరిగా పోటీ చేసి 40 శాతం ఓట్లను సాధించారని,అలాంటి జగన్ అధికారంలో లేకున్నా బాహుబలి అని ఆయన విశ్లేషించారు. చంద్రబాబు, ఏబీఎన్ రాధాకృష్ణలు జగన్ పై విషయం చిమ్మి, గ్లోబెల్స్ ప్రచారం చేసి జగన్ ను ఓడించాలనుకోవడం పగటి కలేనని ఫినోలెక్స్ పక్షిలా తిరిగి లేచి జగన్ ముఖ్యమంత్రి కావడం తూర్పున సూర్యుడు ఉదయించడం ఎంత వాస్తవమో అంతే వాస్తవమని రెడ్యం తేల్చి చెప్పారు.

# గంజాయి నరహంతక ముఠాలను పోలీసులు అరికట్టాలి.

**కడప, పొద్దుటూరు, బద్వేలు, ఘటనలపై "సిట్" తో దర్యాప్తు చేపించాలి.**

**ఫ్యాక్షన్ గ్రామాల్లో 100 డైల్ పని చేయకపోతే ప్రజల ప్రాణాలకు రక్షణ లేదు.**

**జిల్లా క్రిమినల్స్ కు అడ్డాగా మారకముందే నేర ప్రవృత్తి కలిగిన వారిపై రౌడీషీటర్స్ ఓపెన్ చేయాలి.**

**భూ కబ్జాలు, దందాలు, సెటిల్మెంట్స్, గంజాయి గ్యాంగ్స్ ను పట్టుకోండి.**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



2026 ఏప్రిల్ 7వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు, కడప స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ "ప్రెస్ మీట్" నిర్వహించి మాట్లాడుతూ... జిల్లాలో ప్రధానంగా నగరాలు, పట్టణాలు, మరికొన్ని ప్రాంతాల్లో గంజాయి నరహంతక ముఠాల ఇష్టరాజ్యంగా మారిందని, ఈ మధ్యకాలంలో కడప, ప్రొద్దుటూరు, బద్వేలు తదితర ప్రాంతాల్లో జరిగిన వరుస హత్యల ఘటనలు జిల్లా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని తెలిపారు. ఈ సంఘటనలపై సిట్ తో దర్యాప్తు చేపించాలని కోరారు. జిల్లాలోకి గంజాయి ఎక్కడినుండి సప్లై అవుతోంది, ఎవరు తెచ్చి అమ్ముతున్నారో, వారి అడ్డలు ఎక్కడెక్కడ ఉన్నాయో, గుర్తించడంలో జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో 100 డైల్ పనిచేయకపోతే ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని వారు ఆరోపించారు. నేరాల నివారణకు ముందస్తుగా ప్రభుత్వం రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని పదేపదే చెబుతున్న వాటి ఆనవాళ్లు ఏమి జిల్లాల్లో కనపడడం లేదన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం డోన్ కెమెరాల పర్యవేక్షణ పెంచామని ఫోటోలు ప్రకటనలు చేస్తున్నారని వాటి నుండి వచ్చే సమాచారం ఏమైందని ప్రశ్నించారు. సిమ్స్ లో ప్రత్యేక పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ విఫలం కావడంతోనే, రోగులకు రక్షణ కరువైందని ఆరోపించారు. ఇలాంటి కిరాయి హత్యలు మునుముందు జిల్లా ప్రజలు ఎన్ని చూడాల్సి వస్తుందో అని చర్చించుకుంటున్నారని తెలిపారు. జిల్లా క్రిమినల్ స్కూల్ అడ్డాగా మారకముందే నేర ప్రవృత్తి కలిగిన వారిపై, వరుస నేరాలు చేసే వారిపై రౌడీషీటర్స్ ఓపెన్ చేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూ కబ్జాలు దందాలు సెటిల్మెంట్లు చేసే వారిపై నిఘా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్, ఏ.రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసులురెడ్డి, బి.దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో వాతావరణ పరిస్థితుల ప్రభావం మరియు ప్రతి కూల పరిస్థితులు గురించి రైతులకు శిక్షణా కార్యక్రమం

**వాతావరణ పరిస్థితులను అధిగమించి పంటలు సాగు చేస్తే అధిక దిగుబడు లు**

**జిల్లా వనరుల కేంద్రం వారి సౌజన్యం తో రైతులకు శిక్షణా సమావేశంను నిర్వహించిన డి ఆర్ సి ఏవో కె స్వాతి**

**కడప బ్యూరో (దువ్వూరు) ఉదయం ప్రతినిధి**



దువ్వూరు మండలంలోని పెద్ద జొన్నవరం రైతు సేవా కేంద్రంలో జిల్లా వనరుల కేంద్రం కడప వారి ఆధ్వర్యంలో వాతావరణ మార్పుల వలన కలిగే ప్రతికూల పరిస్థితులను తట్టుకునే విధంగా సాగు పద్ధతులపైన శిక్షణా కార్యక్రమమును డి ఆర్ సి వ్యవసాయ అధికారిణి కె.స్వాతి సమక్షములో నిర్వహించడం ఈ కార్యక్రమంలో కె.స్వాతి మాట్లాడుతూ రైతులకు పంట సాగు సమయంలో వాతావరణ పరిస్థితులు ఏవిధంగా ప్రతికూలిస్తాయో అనే వాటి పైన క్లుప్తంగా వివరించారు. రాబోయే రోజుల్లో మనకు వర్షాభాభావ కరువు కి ముందస్తుగా మనం తగు చర్యలు తీసుకోవాలి . ముందస్తుగా ఎండాకాలం పంటలు వేసే రైతులకు తక్కువ కాలపరిమితి గల పంటలను ,బెట్ట ను తట్టుకునే రకాలను,అలాగే వీలైనంత పశువుల ఎరువును, వేసుకోవాలని సూచించారు. బెట్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు యూరియా 10-20 గ్రాములు ఒక లీటరు నీటికి లేదా పొటాషియం నైట్రేట్ 10-20 గ్రాములు లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో పిచికారి చేసుకుంటే బెట్ట పరిస్థితిని అదిగమించవచ్చు అని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి సీజన్లో భూసార పరీక్షలను చేసుకుని వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలి అన్నారు. అలాగే వచ్చే మే నెలల్లో ఎలాంటి పంటలు ఉండవు కాబట్టి భూసారపరీక్షలకు మట్టిని సేకరించటం అనువుగా ఉంటుంది కాబట్టి మట్టిని తీసి మట్టిపరీక్ష చేసుకుంటే దాని వలన వచ్చే లాభాలను మరియు మట్టి నీ ఏవిదంగా తీయాలి అని క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ కాంతమ్మ, రామ్ చరణ్ , వి ఏ ఏ మనోజ్,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడులు గల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి... మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తక్కువ పెట్టుబడులు గల ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. మంగళవారం రోజున వ్యవసాయ శాఖ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉల్లిని ముందుగా సాగు చేయడం వల్ల రైతులు చాలా సమస్యలను ఎదుర్కోవాలని ఆయన తెలియజేశారు. ఒకేసారి పెద్ద మొత్తంలో మార్కెట్లోకి ఉల్లి రావడం వల్ల ధరలు చాలా వరకు తగ్గుతాయని,ఆగస్టు మరియు సెప్టెంబర్ నెలల్లో మేఘావృతమైన వాతావరణ పరిస్థితుల కారణంగా ఉల్లిపాయలు సరిగ్గా ఎండకపోవడం వలన ఉల్లి దుంపలు కుళ్ళిపోవడం, నిరంతర మేఘావృత వాతావరణం కారణంగా సరిగా ఉల్లిగడ్డ గట్టిపడకపోవడం,అధిక తేమ శాతం కారణంగా నిల్వ నాణ్యత తగ్గిపోవడం ద్వారా మార్కెట్ నందు ఉల్లిగడ్డకు డిమాండ్ తగ్గి ధరలు పతనమవుతాయని ఆయన తెలియజేశారు. పండించిన ఉల్లి ధరలు పతనమవడంతో రైతులు చాలావరకు నష్టపోతారని ఆయన తెలియజేశారు. కావున తక్కువ పెట్టుబడులు గల ప్రత్యామ్నాయ పంటలైనటువంటి ఆముదం,కంది,సజ్జ మరియు నీటి సదుపాయం ఉన్న రైతులు వేరుశెనగ, కంది,ఆముదం,పెసర పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు రైతులకు తెలియజేశారు. ఈ పరిస్థితుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు ఉల్లి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.రైతులందరూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటించి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ ఉదయం ప్రతినిధి**



రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామన మూర్తి, సదరన్ రైల్వే అధికారులు తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, , ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి అర్కోనం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట-కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్రో, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజికండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, అనురాధ , ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయబద్ధంగా కుంభోత్సవం

**ఉదయం ప్రతినిధి ( శ్రీశైలం ప్రతినిధి)**





ప్రతీ సంవత్సరం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారాలలో ( ఏ వారం ముందుగా వస్తే ఆ రోజు) అమ్మవారికి సాత్వికబలిని సమర్పించేందుకు ఈ విశేష ఉత్సవం నిర్వహించడం సంప్రదాయం.ఈ ఉత్సవంలో గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నరాసి మొదలైనవి అమ్మవారికి సాత్విక బలిగా సమర్పించడం జరుగుతోంది.కాగా ఈ ఉదయం జరిగిన కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.మొత్తం మీద ఈ ఉత్సవంలో దాదాపు 20వేలకు పైగా గుమ్మడికాయలు, 5వేలకు పైగా కొబ్బరికాయలు, సుమారు లక్షకు పైగా నిమ్మకాయలు మరియు వండిన అన్నం (కుంభం) అమ్మవారికి సాత్త్వికబలిగా సమర్పించడం జరుగుతోంది.

ఈ ఉత్సవంలో అధిక పరిమాణంలో పసుపు, కుంకుమలను అమ్మవారికి సమర్పిస్తారు. ఈ పసుపు,కుంకుమల సమర్పణకే “శాంతి ప్రక్రియ” అని పేరు. ఇక స్థానిక వ్యాపార సంఘం వారు గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, వండిన అన్నం అమ్మవారికి సాత్విక బలిగా సమర్పిస్తున్నారు.

కాగా కుంభోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు ఉదయం ప్రాత:కాల పూజల అనంతరం శ్రీ అమ్మవారికి ఆలయ అర్చకులు నవావరణపూజ, త్రిశతి, ఖడ్గమాల, అష్టోత్తర కుంకుమ పూజలను, పారాయణలను నిర్వహించారు. ఆచారాన్ని అనుసరించి ఈ పూజలన్నీ అమ్మవారికి ఏకాంతంగా జరిపించబడ్డాయి.తరువాత అమ్మవారి ఆలయంలో రజకునిచేత ప్రత్యేక ముగ్గు వేయించబడి శ్రీ చక్రం వద్ద విశేషపూజలు చేయబడ్డాయి. దీనికే రజకరంగవల్లి అని పేరు. తరువాత సాత్త్వికబలికి సిద్ధం చేయబడిన కొబ్బరికాయలు, గుమ్మడికాయలకు పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం అమ్మవారికి కొబ్బరికాయలు, గుమ్మడికాయలు సమర్పించబడ్డాయి. ఈ మొదటి విడత సాత్త్విక బలి సమర్పణకు తరువాత హరిహరరాయగోపుర ద్వారం వద్ద గల మహిషాసురమర్దని అమ్మవారికి (కోటమ్మవారికి) ప్రత్యేక పూజాదికాలను జరిపించి సాత్త్వికబలిగా కొబ్బరికాయలు, గుమ్మడికాయలు సమర్పించబడ్డాయి. కాగా ఈ ఉత్సవాలలో భాగంగానే సాయంకాలం శ్రీమల్లికార్జునస్వామివారికి ప్రదోషకాల పూజల అనంతరం అన్నాభిషేకం జరిపించబడుతుంది.

స్వామివార్ల పూజల అనంతరం అమ్మవారి ఆలయానికి ఎదురుగా సింహమండపం వద్ద వండిన అన్నం కుంభరాసిగా వేయబడుతుంది.తరువాత సంప్రదాయాన్ని అనుసరించి స్త్రీవేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతిని సమర్పించడంతో ఉత్సవంలోని ప్రధాన ఘట్టం ప్రారంభమవుతుంది. తరువాత రెండో విడత సాత్త్విక బలి సమర్పించబడుతుంది.చివరగా అమ్మవారికి ప్రత్యేక పూజలను చేసి పిండివంటలతో అమ్మవారికి మహానివేదన చేయడం జరుగుతుంది. కాగా ఈ ఉత్సవంలో భాగంగానే గ్రామదేవత అంకాళమ్మకు కూడా ఈ ఉదయం ప్రత్యేక పూజలను నిర్వహించబడ్డాయి.

# పోలీసు నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు?

రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల నష్టపోతున్న రైతులకు అండగా నిలిస్తే, పోలీసులతో నిర్బంధాలు పాతడం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ తీవ్రంగా ఖండించారు. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వెలువరిస్తున్న కాలుష్యంతో పంట పొలాలు దెబ్బతిని రైతులు కుదేలవుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని అణచివేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.

?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో రాజకీయ పెత్తందార్ల ముఠాలు సామాన్య రైతులను ప్రశ్నించనీయకుండా అడ్డుకుంటున్నాయని విమర్శించారు. రైతులకు అండగా నిలిచిన వారిపై పోలీసులను ప్రయోగించడం అప్రజాస్వామికమని ధ్వజమెత్తారు. “రాజకీయ నాయకులకు, పోలీసులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. కాలుష్య బాధితులకు నష్టపరిహారం ఇప్పించేందుకు ప్రయత్నించాలి. అది చేతకాకపోతే శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులకు సహకరించాలి కానీ, ఇలా అడ్డదారులు తొక్కితే సహించే ప్రసక్తి లేదు” అని ఆయన హెచ్చరించారు. నిర్బంధాలు పెరిగే కొద్దీ ఉద్యమం మరింత ఉధృతం అవుతుందే తప్ప ఆగిపోదని బాబా ఫక్రుద్దీన్ స్పష్టం చేశారు.

# పంచలింగాల నుంచి భైరపురం వరకు నిర్మిస్తున్న నూతన రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు రూరల్ఉదయం ప్రతినిధి**



మండలంలోని పంచలింగాల గ్రామం నుంచి అలంపూర్ నియోజకవర్గంలోని బైరాపురం వరకు ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన రోడ్డును ఎంపీ బస్తిపాటి నాగరాజు పరిశీలించారు..ఈ సందర్భంగా పనుల్లో నాణ్యత పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్ కు సూచించారు... అనంతరం ఎంపీ మాట్లాడుతూ పంచలింగాల నుంచి భైరపురం వరకు నిర్మిస్తున్న రహదారి ప్రధానంగా కర్నూలు జిల్లాను తెలంగాణలోని అలంపూర్ ప్రాంతంతో అనుసంధానిస్తుందన్నారు.. ఈ రోడ్డు వల్ల పంచలింగాల నుంచి అలంపూర్ వైపు వెళ్లే భక్తులకు మరియు స్థానిక వాహనదారులకు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు.. అంతే కాక ఏపీ, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయని ఆయన తెలిపారు..

# రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !

రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్దితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ధంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి.

# ఆత్మకూరులో”Run for జీవంబం” “”

**ఆత్మకూరు ఉదయం ప్రతినిధి**




ఆత్మకూరు లో run for యవంబం నిర్వహించారు. . ఇది మామూలుగా క్రైస్తవ సమాజం కలిసి చేసే ఒక శాంతి ర్యాలీ. ఏసుక్రీస్తు సిలువ మరణం, పునరుత్థానాన్ని చాటిచెప్పడానికి, ప్రజల్లో ప్రేమ, సమాధానం గురించిన సందేశాన్ని పంచడానికి దీనిని నిర్వహిస్తారు. అన్ని చర్చిల వారు కలిసి ఒకే తాటిపైకి వచ్చి, తమ విశ్వాసాన్ని బహిరంగంగా చూపే కార్యక్రమం ఇది.

రన్ ఫర్ జీసస్” ర్యాలీ అనేది సాధారణంగా పాసింగ్ శనివారం, అంటే గుడ్ ఫ్రైడేకి, ఈస్టర్కి మధ్య రోజున జరుగుతుంది. ఇది ఒకే చర్చికి చెందిన వాళ్ళు కాదు, వేర్వేరు చర్చిల వారు అందరూ కలిసి జరుపుకునే ఒక పెద్ద కార్యక్రమం. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా, ఇప్పుడు కర్ణాటక, ఒడిశా లాంటి రాష్ట్రాలకు కూడా ఇది విస్తరించింది. వేలాది మంది భక్తులు పాల్గొని, ఏసుప్రభువు పునరుత్థానాన్ని ప్రకటిస్తూ వీధుల్లో ర్యాలీ చేస్తున్నారుఅయితే శనివారం శీలం శేష ఆత్మకూరులోని అన్ని సంఘాల పాస్టర్ల ఆధ్వర్యంలో ఆత్మకూరు లో వున్నా అన్ని సంఘాలు కలిసి ఇందిరానగర్ ఎంఆ చర్చి నుండి నంద్యాల టర్నింగ్ మీదుగా అజూస్త్ర పాలెం ఖఎఎ చర్చి మీదుగా పాత గౌడ్ సెంటర్ వరకు శాంతి ర్యాలీ చేయడం జరిగింది..అక్కడక్కడ యేసుప్రభూ చేసిన త్యాగం మరియు పునరుర్థానం వసయాలు పాస్టర్స్ వివరించడం జరిగింది.

# బైర్లుటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఅవగాహన సదస్సు

**ఆత్మకూరు ఉదయం ప్రతినిధి**



బైర్లుటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. పవన్ కుమార్, డా. హర్ష ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా »»Together for Health -- Stand with Scienceµµ అనే థీమ్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మరియు సిబ్బంది కలిసి ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో శాస్త్రీయ దృక్పథం అవసరాన్ని వివరించారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహణ

**: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్**

**తిరుపతి స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 07:ఉదయం ప్రతినిధి**



మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు స్థానిక డీఎంహెచ్వో కార్యాలయం నుండి స్విమ్స్ సర్కిల్ మీదుగా మెటర్నిటీ హాస్పిటల్ వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడమైనది .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.బాలకృష్ణ నాయక్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు .

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ,ఆరోగ్యానికి మించిన సంపద లేదని ,ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని జీవనశైలి మార్చుకొని ఆనందంగా జీవించాలని కోరారు .ప్రతిరోజు వ్యాయామం చేయడం ,జంక్ ఫుడ్స్ మానడం, పరిశుభ్రత పాటించడం ,నూనెలు మసాలాలు తగ్గించడం, మితాహారం తీసుకోవడం, కూర గాయలు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం ,యోగా , ధ్యానం చేయడం వంటి ఆరోగ్య సూత్రాలు పాటించడం వల్ల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చునని తెలిపారు .ఆరోగ్యమే మహా భాగ్యం,ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదు, ఇంటివంట ఆరోగ్యానికి మంచిది, ప్రతిరోజూ వ్యాయామం చేయండి,ఆరోగ్యంగా ఉండండి, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది, ఆరోగ్యంగా ఉండండి, ఆనందంగా జీవించండి అనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ర్యాలీ అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్ వో శ్రీనివాసులు రెడ్డి , ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ చత్రప్రకాశ్ రెడ్డి, డాక్టర్ రెడ్డిప్రసాద్, డిప్యూటీ డెమో బలరామరాజు , సి హెచ్ ఓ రత్నాకర్ , డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయపు సిబ్బంది ,సుబ్బరాజు,రామాంజనేయులు రెడ్డి, అమరనాథరెడ్డి ,అర్బన్ పరిధిలోని ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు,హెల్త్ అసిస్టెంట్లు, సెట్విన్ సంస్థ మేనేజర్ మోహనకుమార్,వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు




ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బైర్లూటి లో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బందిపై జరిగిన దాడిని ఏపీ హంస ఆత్మకూరు తాలూకా పక్షాన ఖండిస్తున్నాము ఈ కార్యక్రమంలో ఏపీ హంస తాలూకా అధ్యక్షులు శ్రీ టి.కరుణాకర్ గారు ఏపీ హంస తాలూకా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ రహమతుల్లా ఖాన్ గారు ఏపీ హంస ఆత్మకూర్ తాలూకా పబ్లిసిటీ సెక్రటరీ శ్రీ నాగశేషులు గారు ఏపీ హంస వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఈసీ బ్రాస్కర్ గారు పాల్గొన్నారు

# శ్రీశైలంలో జరిగిన కుంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.. గిత్త

**ఉదయం ప్రతినిధి** నందికొట్కూర్ ఏప్రిల్ 7 శ్రీశైలంలో.




శ్రీ మల్లికార్జున భ్రమరాంబ స్వామి ఆలయంలో జరిగిన కుంభోత్సవంలో నందికొట్కూర్ శాసనసభ్యులు గిత్త జయసూర్య టిడిపి పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు తర్తూరు రమణారెడ్డి పాల్గొన్నారు.




## 10న విడుదలవుతున్న
# డెకాయిట్

అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం

# అంతర్జాతీయ వేదికపై మరోసారి..



అరుదైన ఘనత సాధించిన రష్మిక! పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. అంతర్జాతీయ వేదికపై రెండవసారి.. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక. ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక.. పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న " క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026"లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఈ ప్రతిష్టాత్మక వేదికపై వరుసగా రెండుసార్లు అవార్డులు అందజేస్తున్న తొలి భారతీయ నటిగా రష్మిక చరిత్ర సృష్టించింది. పైగా పుష్ప సినిమాతో జపాన్ లో భారీ క్రేజ్ సంపాదించుకున్న ఈమెను క్రంచీరోల్ సంస్థ "ఇండియా స్వీట్ హార్ట్" గా అభివర్ణించింది. పుష్ప మూవీ తోనే సాధ్యం.. ఇకపోతే ఈ క్రెడిట్ మొత్తం పుష్ప సినిమాకే లభిస్తుందని అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు. ఎందుకంటే పుష్ప సినిమాలో శ్రీవల్లి పాత్రతో అందరినీ ఆకట్టుకుంది రష్మిక. జపాన్లో ఈ సినిమా విడుదల చేసినప్పుడు శ్రీవల్లి పాత్రకు అక్కడి జపాన్ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ కూడా వచ్చేసింది. ఈ నేపథ్యంలోనే అక్కడి సోషల్ మీడియా ఫాలోయింగ్ చూసి నిర్వాహకులు ఈమెను వరుసగా మళ్లీ ఆహ్వానించినట్లు తెలుస్తోంది .

# రాముడు, పరశురాముడు.. రెండూ రణ్‌బీర్ కపూరే

ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్



ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశు రాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశు రాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు. ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో..



# ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు





క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు

'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక

# రామాయణం మూలకథ నుంచి తప్పకోరాదు

## ఆదిపురుష్ తప్పలను రామాయణలో చేయరాదు




ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డైరెక్టర్ నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్‌పై దివంగత నటుడు దారసింగ్ కుమారుడు, నటుడు విందు దారసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల విడుదలైన రామ టీజర్‌లో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించిన ఆయన.. అదే సమయంలో మేకర్స్‌కు ఒక సున్నితమైన హెచ్చరిక చేశాడు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కిం చేటప్పుడు మూల కథ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా ప్రేక్షకులు అస్సలు ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశాడు. దిగ్గజ నటుడు దారసింగ్.. గతంలో రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడి పాత్రలో జీవించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న విందు మాట్లాడుతూ.. రామాయణ్ టీజర్ చాలా అద్భుతంగా, ఎంతో అందంగా ఉంది. అయితే ఇక్కడ ఒక కఠినమైన నియమం ఉంది. రామానంద్ సాగర్ గారు తీసిన రామాయణం మనందరి హృదయాల్లో, మనస్సుల్లో బలంగా నాటుకుపోయింది. అది ఒక చరిత్ర, ఎప్పటికీ నెంబర్ వన్. ఇప్పుడు రాబోతున్న సినిమా ఆ స్థాయిని అందుకుంటే మాత్రం రికార్డులను తిరగరాసే సూపర్ హిట్ అవుతుంది. కానీ కథలో అనవసర మార్పులు చేసినా, పాత్రలను మరీ భయంకరంగా అసురుల తరహాలో చూపించినా జనాలు అస్సలు అంగీకరించరు అని విందు పేర్కొన్నాడు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నేను చూసిన దాన్ని బట్టి తివారీ గారి 'రామాయణ్' చాలా మెరుగ్గా కనిపిస్తోంది. అసలు ఆదిపురుష్‌లో ఏం చూపించారో నాకే అర్థం కాలేదు. ఆ ట్రైలర్ చూసినప్పుడే ఆ సినిమా ఫ్లాప్

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.